Reg. No. 1118

ఆంధ్రపత్రిక

316214

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 30 8-1944 No. 121

విడిపత్రిక ఒకఅణా.

సీన్, మార్నీ నదుల మధ్య అమెరికన్ సేనల విస్తరణ

మార్నీప్రాంతంనుంచి జర్మనుల నిష్క్రమణ?

లండను, ఆగస్టు 29 : అమెరికన్ తృతీయ సైన్యానికి చెందిన బలీయమైన గస్తీదళాలు మార్నీనది ఒడ్డునవున్న ఛటో థీరీని చేరిన పని ఫ్రాన్సునుంచి రాయిటర్ విలేఖరి వార్త.

ఛటోథీరీ, రీమ్స్ పట్టణానికి నైరుతి దిశగా దాదాపు 34 మైళ్ల దూరంలో వున్నది. ఈ రెండు పట్టణాలమధ్య రహదారి వున్నది.

ఛటోథీరీ పట్టణంవద్ద గత మహాయుద్ధంలో 1918 జూన్ మాసారంభంలో అమెరికన్ సేనలకు ప్రముఖ విజయం చేకూరింది. యుద్ధగమనం ఆ నాడు పూర్తిగా మారిపోవడానికి ఆ విజయమే కారణం.

మార్నీనది ఒడ్డున వున్న మ్యూసట్టణాన్ని కూడా మిత్రసేనలు చేరినవని 'సుప్రీమ్' కార్యాలయం ప్రకటన మాంటిస్-గాసికోర్టు బ్రిడ్జిహెడ్ విస్తరిస్తున్నది; ఇక్కడి మిత్రసేనలు తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటూ తూర్పు దిశకు తోసుకుపోతున్నవి.

పారిస్‌కు దక్షిణంగా సీన్‌నదిని దాటిన మిత్రసేనలు మార్నీ - సీన్ నదులమధ్యగా తూర్పుదిశకు విజృంభిస్తున్నవి. మిత్ర అగ్రదళాలు కొన్ని ట్రాయిస్ పట్టణాన్ని దాటి ముందుకు పోతున్నవి. రోమిలీ సర్ సీన్‌ను సమీపించినవి నోజెంట్ సర్ సీన్ మిత్రవశమైంది. నోజెంట్ పట్టణం పారిస్‌కు తూర్పుగా 64 మైళ్ల దూరంలో వున్నది. ట్రాయిస్ నోజెంట్‌కు అగ్నేయంగా 30 మైళ్లలో వున్నది. రోమిలీ సర్ సీన్ నోజెంట్‌కు తూర్పుగా 10మైళ్లలో వున్నది.

మార్నీ శ్రేణినుంచి జర్మన్ తిరోగమనం?

మార్నీనది రక్షణశ్రేణిని ఫ్రాన్‌క్లూగ్ వదిలివేసినట్లు కనిపిస్తున్నదని 'సుప్రీమ్' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. మ్యూ పట్టణాన్ని దాటి 11 మైళ్లు పురోగమించిన మిత్రసేనలకు ఇప్పటివరకు క్రమబద్ధమైన జర్మన్ ప్రతిఘటన చిహ్నాలే కనిపించడంలేదు.

వెర్నాన్‌కు ఈశాన్యంగా నాల్గున్నర మైళ్ల దూరంలో వున్న టల్లీపట్టణం పరిసరాలను మిత్రసేనలు చేరినవి. వెర్నాన్ బ్రిడ్జిహెడ్ ప్రస్తుతం అర్ధవృత్తాకారంలో ఐదు మైళ్ల పొడవునా, మూడు మైళ్ల వెడల్పునా వున్నది.

అమెరికన్ విస్తరణ

సీన్, మార్నీనదుల మధ్య అమెరికన్ సేనలు సెమలిపింగం మాదిరి విస్తరిస్తున్నవి.

సీన్ దిగువభాగంలో రోయెన్ మలుపులోనూ, ఇతర మలుపులలోనూ జర్మనులు ఇప్పటికీ తీవ్రమైన ప్రతిఘటనే సాగిస్తున్నారు.

కెనడియన్ బ్రిడ్జిహెడ్‌ను రక్షిస్తున్న మరఫిరంగులు రోయెన్‌పై ఇప్పుడు కా

4 వ పేజీ చూడుడు

కాంగ్రెసుమీద భక్తివిశ్వాసాలు

బ్రిటిషువారి విచిత్ర వైఖరిపట్ల భారతీయుల తీవ్రఅసమ్మతి

బర్మింగుహాం, ఆగస్టు 28 : నిన్న ఇక్కడ భారతీయ రాజకీయ మహాసభ ఒకటి జరిగింది. బ్రిటనులోని వివిధ ప్రాంతాలనుంచి పెక్కుమంది భారతీయులు ప్రతినిధులుగా వచ్చి అందులో పాల్గొనిరి. డా॥ సి. బి. వకీలుగారు అగ్రాసనాధిపత్యం వహించిరి. కాంగ్రెసుమీదా, మహాత్ముని మీదా తమ అచంచలమైన భక్తి విశ్వాసాలు ప్రకటిస్తూనూ, నిన్న మొన్నటి గాంధీ-జేలెల్ లేఖలను బట్టిమాన్తే బ్రిటను తనకు తానై అధికారం వదలుకొనుటకు సమ్మతించడంలేదనియు, ప్రజలే స్వయంగా పోరాడి అధికారాన్ని లాగకొని తమ విముక్తి తాము తెచ్చుకోవలసియున్నదనియు వెల్లడిస్తూనూ ఒక తీర్మానం ఆమోదింపబడెను.

ఈ తీర్మానాన్ని బ్రిటనులో నున్న ఇండియన్ నేషనల్ ముస్లిము కమిటీకి అధ్యక్షుడైన అమీరుసారుగారు ప్రతిపాదించిరి; కమెంట్రీలోని భారతీయ కార్మికుల యూనియనుకు అధ్యక్షుడైన చౌదరీ అక్బర్ ఖాన్‌గారు బలపరచిరి.

వకీలుగారు తమ ప్రసంగంలో ఎమెరీ మంత్రినీ, భారత ప్రజానీకపు ఆకలిదప్పుల తీర్పు సమయంలో తమకుగల ప్రాథమిక బాధ్యతలనుగూడ నెరవేర్చక మిన్నకున్న బ్రిటిషు ప్రభుత్వపు విపరీతచర్యనూ బహుకటువుగా విమర్శించిరి.

ఇండియా సమస్యపట్ల బూటకమైన ప్రేమయూపుతూ మొసలికన్నీళ్లు విడుస్తూ పరాచికాలాటకాలాడుతున్నారని కార్మికపక్షంపైనను, తదితర బ్రిటిషు వామపక్షవర్గాల మీదను నేరారోపణకూడ వకీలుగారు చేసిరి.

జాతీయప్రభుత్వాన్ని ఏర్పాటుచేయుటకుగాని, భారతీయరాజ్యాంగ చట్టాన్ని తయారుచేయుటకుగాని కాంగ్రెసొక్కటే సమర్థమైనదని ప్రకటిస్తూ మరి యొక తీర్మానం చేయబడెను. స్థానిక భారతీయ కాంగ్రెసువాదుల సంఘానికి కార్యదర్శిగానున్న ఏ. యన్. బోసుగారు ఈతీర్మానాన్ని ఉపపాదించిరి.

కాగితపు అట్టలకు గరిష్ట ధరలు

ఢిల్లీ, ఆగస్టు 27 : కాగితపు అట్టలకు ఇండియా గవర్నమెంటువారు గరిష్ట ధరలను నిర్ణయించారు. హండ్రెడు వెయిటుకు రూ 24-8-0 చా॥ మిల్లువద్ద డెలివరీ ధర ఉండవచ్చునన్నారు. అంతకు మించిన రేటు ఉండరాదు. చేలు 1 కి.గ్రా హండ్రెడు వెయిట్లు చా॥ అమ్మే బోకు ధర యిది ఒక్కొక్క చేలు చా॥ అమ్మేధర బోకు ధరను బట్టి నూటికి రవంతు మాత్రం హెచ్చుగా ఉండవచ్చును.

చేల్లుకంటె తక్కువగ అమ్మితే నూటికి 15 వంతుకంటె ఎక్కువకు అమ్మరాదు.

ఈరేట్లు చా॥ చిల్లర దుకాణాలలో మిల్లుబోర్డు, స్ట్రాబోర్డు (పీమఅట్ట (కలిసిన) కట్ట 1 కి రూ 14-1-6 చా॥ గాని రూ 20-2-0 చా॥ గాని అమ్మకమగును.

అట్ట - పౌను 1 కి 0-8-0 కంటె అమ్మరాదు. దూస్లే, ట్రిప్లే అట్టలు పౌను 1 కి 0-14-0 కంటె ఎక్కువ అమ్మరాదు.

సిమ్లాకు మీరాబెన్ రాక

సిమ్లా, ఆగస్టు 28: మహాత్మా గాంధీ ఆశ్రమవాసురాలైన శ్రీమతి మీరాబెన్ గారు కొద్దికాలం సిమ్లాలో వుండాలని నేడు యిక్కడకు వచ్చిం.

రష్యా కార్మికుల విమోచనం

సోవియట్ రంగంలో బైదీలుగా చిక్కిన రష్యన్‌లను నాజీలు ప్రాన్సుపై తెచ్చి పని చేయించుచూవుండేవారు. ఇప్పుడు ఇలాంటివా రందరికీ తిరిగి స్వాతంత్ర్యం లభించింది.

స్వాతంత్ర్యం అంటే ఏమిటి?

బ్రిటిష్‌ప్రధాని చర్చిల్ నిర్వచనము

కర్తవ్యమును గూర్చి ఇటలీప్రజలకు ఉద్బోధ

రోము, ఆగస్టు 28: ఇటలీనుంచి వెళ్లిపోయే సందర్భంలో చర్చిలు ప్రధాని ఇటలీ ప్రజలకు ఉత్సాహాన్నీ, ఆశలనూ రేకెత్తిస్తూ ఈ క్రింది సందేశాన్ని ప్రకటించెను: "ఇటలీదేశం మళ్లీ స్వతంత్రతను సంపాదించి, అభ్యుదయాన్ని పొంది, శాంతి కాముకులైన నిఖిల రాజ్యాలలో తనస్థానం తాను ఆక్రమింపగలిగే రోజును చూసి సంతోషించగల సమయం వచ్చిందని నా నమ్మకము."

ఇటలీ కర్తవ్యాకర్తవ్యములను గురించి ఆయన ఇట్లనెను: "ఇటలీ మళ్లీ గనక ఫాసిస్టు నిరంకుశ పథానపు దంష్ట్రాలలోకి పడేటట్లు చేసుకొన్నదంటే అంతకన్నా తెలివిమాలినపని ఉండదు. ఒకజాతి గనక స్వయంగా, తనిచ్ఛగా కంటకభూయిష్ఠమైన ఒక ప్రభుత్వంలో పడేటట్లు చేసుకుంటే ఇకదానిని ఆ ప్రభుత్వపు లోపనష్టాలనుంచి తప్పించుటకు సులభంగా వీలుండదు. మేము బలహీనంగా ఉండిన ఆ రోజులలో ముసోలినీ ఫ్రాన్సుపైనా, బ్రిటనుపైనా దాడిచేసిన నాటి పరిస్థితులను సజంగా మరువలేము. స్వాతంత్ర్య మూల్యము శాశ్వత జాగరూకతేనని చెప్పుతూవుంటారు. అయితే ఒక ప్రశ్న వస్తున్నది. 'స్వాతంత్ర్య మంటే యేమిటి?' అధునాతన ప్రపంచంలో శాంతి పరిస్థితులలో దీని తెలుసుకోవలెనంటే ఒకటి రెండు బహు సులభోపాయా లున్నవి. అవి ఏవంటే-తమ అభిప్రాయాలు నిర్మొగమాటంగా వెల్లడించడానికి గాని, తన

4-వ పేజీ చూడుడు

చిండ్విన్ 4 మైళ్లలో మిత్రసేన

బర్మారంగంలో పురోగమనం

క్యాండి, ఆగస్టు 28 : ఆగ్నేయ ఆసియా యుద్ధ కార్యాలయ ప్రకటన యిలా దెలుపుచున్నది

చిండ్విన్ రంగాన కాబాలోయలో వెళ్ళే యిరు రస్తాలందు 14 వ మిత్రసేన చిండ్విన్‌కు 4 మైళ్ళలో ఉంది. టిడ్డిం రోడులో ఒక చోట శత్రు ప్రతిఘటన విఫలమొనర్పబడెను. ఇంకా బర్మాలో దిగువ ప్రదేశాలందు 100మైళ్ళలోగల శత్రు రవాణాలను మనవారు ధ్వంసం గావించారు. అగ్రదళాలు పిన్యాను చేరినయి. మిట్కినా దక్షిణాన కాజా ప్రాంతంలో మార్పేమీలేదు. బర్మాలో మిత్రసేనలు యింకా విశేష విజయాలు సాధించవలసి యుందనిన్నీ, యిపుడు శత్రుదళాలు ఇండియా సరిహద్దునుండి మాత్రమే తరుమబడియున్నాయనిన్నీ స్కాట్లండు పత్రిక యొకటి విమర్శిస్తున్నది. అ. ప్రె.

అ. భా. చరఖాసంఘం వార్షిక సభ

మహాత్ముని అధ్యక్షతను జరుగును

వార్ధా, ఆగస్టు 28 : అఖిలభారత చరఖా సంఘం కార్యకర్తల వార్షిక సమావేశం సెప్టెంబరు 1 నుండి 3 వరకు ఇచ్చట గాంధిమహాత్ముని అధ్యక్షతను జరుగును. అ. భా. గ్రామ పరిశ్రమల సంఘపు కార్యకర్త సమావేశాలుకూడ మహాత్ముని అధ్యక్షతను సెప్టెంబరు 4, 5 తేదీలలో ఇచ్చట జరుగును.

యుద్ధానంతర నిర్మాణం

ప్రజలవ్యవహారం కావాలని సర్ సుల్తాన్

ప్రచారకసలహాసంఘ సమావేశంలో ప్రచారకసభ్యుని ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : "యుద్ధానంతర నిర్మాణం ప్రజల వ్యవహారము కావాలని మేము విశ్వసించుచున్నాము. ప్రజా బాహుళ్యం ఆరోగ్యభాగ్యములూ, యథార్థమైన స్వాతంత్ర్యానికి సంబంధించిన ఈ పెద్ద పెద్ద స్కీములు, ప్రభుత్వోద్యోగుల, విద్యావంతుల సొత్తుగా వుండరాదు. ఈ వ్యవహారాలలో రాజకీయ పరిస్థితులు మాకు ప్రతికూలముగ పని చేయుచున్నవి. అవిశ్వాసము, నిర్లక్ష్యం, విరక్తి విపరీతముగా నున్నవి. ఏ విధంగానూ, ప్రచారం ఒక్కటే తగిన ప్రత్యుత్తరం కాదు. అయితే విషయము తెలుపవలసిన విధి ఒకటి ఉంది ఆ విధిని మనం నిర్వర్తిస్తాము. ఆ పనిని చక్కగా కొనసాగించుటకు మీరు మీ సలహాలతో మాకు సహాయపడాలి" అని భారత ప్రభుత్వ ప్రచారక శాఖా సభ్యులు సర్ సుల్తాన్ అహమ్మద్ గారు నే డిచట జరిగిన ప్రచారకసలహా సంఘసమావేశములో ప్రసంగించు చూ సభ్యులను కోరిరి.

ప్రసంగ ప్రారంభమున అఖిలభారత రేడియో విస్తరణను వివరించి ఇపుడు మొత్తం ఢిల్లీనుంచి తొమ్మిది ట్రాన్స్మిట్లు పనిచేస్తూవున్న వనీ, రోజువారీ జేశీయ ప్రసారములు గాక విస్తారముగా విదేశాలకుకూడా ప్రచారము చేయడానికి వీలు ఏర్పడింది అన్నారు. జపాన్ ఆక్రమిత దేశముల నలుమూలలకూ ఈ ప్రసారములందు చున్న పనీ, తద్వారా నిర్బంధితులైయున్న ప్రజానీకమునకు ఆశను ప్రసాదించి రానున్న శాంతి భద్రతలకు వారిని తయారుచేస్తున్నామనీ ప్రచారక సభ్యులు ప్రకటించారు. "అఫ్ఘానిస్తాన్, పర్షియా, అరబ్ రాజ్యాలకు ఈ ప్రసారములు సౌహార్ద సందేశముల సంపుచు చక్కని ఇరుగుపొరుగు సంబంధముల వృద్ధిపరచుటకుపకరించుచున్నవి." అని సరీ సుల్తాను గారు తెలిపినారు.

"ఇప్పుడు విజయం, కేవలం నమ్మకస్థితిని దాటి తథ్యం అనగల స్థితి ఏర్పడినందున, శాంతి సమస్యల పరిష్కారం వైపు ప్రజల దృష్టిని మరల్చుటకూ, శాంతి కాముకులు, స్వాతంత్ర్యాభిమానులు అనువారి సామనస్యమును సమీకరించుటకు ప్రయత్నించవచ్చు ననుకుంటాను. ఇందు కొరకు నేడు భారత సరిహద్దుల దాటికూడా 24 భాషలలో తీవ్రమైన ప్రచారమును సాగించుచున్నాము. సమగ్రమైన

4 వ పేజీ చూడుడు

క్యాంటన్ హాంకోలైన్వే విచ్ఛేదం

చుంకింగ్, ఆగస్టు 28 : హెగ్యాంగను ఉత్తరాన చైనాదళాలు క్యాంటన్ హాంకోలైబుమార్గమును రెండు చోట్లలో తెగగొట్టినవి. ఇంకో చైనాదళము చూచోపక్షిణాన కియోలింగను ముట్టడిస్తున్నది. దక్షిణ హునానులో జపాను సేనలు ఎక్కువ సంఖ్యాబలమును చేర్చుకొంటూయున్నట్లు తెలుస్తున్నప్పటికి క్యాంగ్సీ రాష్ట్రంలో క్వీలిన్ వైపు వారు పెద్దగా విజృంభిస్తారని దోచదు. (రాయిటరు)

సోవియట్ సైనికదళాలు హంగరీసరిహద్దు ప్రవేశం

ఫిన్నిష్‌రంగంలో క్రొత్త విజృంభణ

లండన్, ఆగస్టు 28 : సోవియటు అశ్వదళాలు హంగరీసరిహద్దు దాటాయని జర్మన్ వార్తాసంఘసైనిక విమర్శకుడు వాన్ హోమర్ దెలిపెను. కార్పేతియన్ కొండలలో నొక కనుమద్వారా రష్యనులు నైరుతిదిశగా హంగరీ సరిహద్దు దాటారు. జర్మన్ వెనకభాగపు సేనలు హంగరీ సేనలుకలిసి శత్రుదాడి తిరుగగొట్టి శత్రుదళములలో చాలా భాగమును ధ్వంసం చేసెను.

రష్యనులదాడి పియట్రా నీంట్సూవద్ద జరిగింది. ఈ రెండు స్థలాలు హంగరీయందలి ట్రాన్సిల్వేనియాకు పోయే మార్గంలో అనతిదూరంలో కార్పేతియన్ కొండలందున్నవి. రుమేనియా యిపుడు యీ ట్రాన్సిల్వేనియాను కోరుచున్నది.

ఫిన్నిష్ రంగాన కొత్త సోవియట్ విజృంభణ

లండను, ఆగస్టు 28 : ఫిన్నిష్ రంగాన సోవియట్లు కొత్తగా మొదలుపెట్టిన దాడి యిప్పటికే లడోగా సరస్సుకు ఆవలగా విస్తరించిందని జర్మన్ వార్తా సంఘం యీ దినం రాత్రి ప్రకటించెను.

సోవియట్ ప్రకటన

మాస్కో, ఆగస్టు 28 : నేటిరాత్రి వెలువడిన సోవియటు ప్రకటన యిలా దెలుపుచున్నది.

ఆస్ట్రోమెజోవికి రష్యనుల హస్తగతమైంది. కిషినేవుకు నైరుతిలో చక్రబంధంలో చిక్కిన 12 జర్మన్ డివిజనులను నిర్మూలించు పని పూర్తి అయింది - మూడవ యుక్రేనియన్ రంగంలో యీ దినం అయిదువేల జర్మన్ సైనికులు బైదీలుగా చిక్కారు.

వార్సా యీశాన్యములో మనసేనలు ముందుకునడిచి 40 జనావాసాలకు పైగా వశపరుచుకొన్నవి.

ప్రాగా యీశాన్యాన శత్రుదెబ్బలను మనసేనలు విజయప్రదంగా ప్రతిఘటించినవి. ఆస్ట్రోమజోవికి బియాలిస్టాకుకు 60 మైళ్లు నైరుతిగా వార్సానూర్గాన ఉన్నది.

వార్సాలో మూడోభాగం కాలిపోయెను

బూర్లిన్, ఆగస్టు 28 : వార్సాకు దక్షిణంగా 30 మైళ్ల దూరంలో విస్తులానది పడమటి తీరమున సోవియటు పోలిస్ సేనలు స్థావరం ఏర్పరుచుకొనగలిగినట్లు జర్మనులు రోలాస్ మెర్కీగారు లూబ్లిన్‌లో యీ రాత్రి విదేశీయ విలేఖరులతో చెప్పెను. తనకు అందిన సమాచారం బట్టి వార్సాలో మూడో భాగమును జర్మనులు దేశభక్తులతో పోరాటంలో పూర్తిగా కాల్చి పర్యవసానం చేశారనిన్నీ, రెండు లక్షల పౌరులు వారిచే చంపబడిరనిన్నీ తెలిసిందని కూడా జనరలు నీమెర్స్కీగారు వెల్లడించారు.

లండన్, ఆగస్టు 28: తూర్పు ప్రష్యా రక్షణకు జర్మనుల ప్రధానస్థలము మార్గ

4 వ పేజీ చూడుడు

బల్గేరియా రాజీ సూచనలు

అంకారాలో సంప్రదింపులు

లండన్, ఆగస్టు 28 : అంకారాలోని బ్రిటిషు రాయబారి సర్ హ్యూనాచ్ బుల్ హుగెస్సెన్‌కు బల్గేరియా ప్రభుత్వం తమ శాంతిదూత జేమనార్ ద్వారా, శాంతి సూచనలను అందజేసినది. ఈ సూచనలను సర్ హ్యూలండన్‌కు పంపించారు. బ్రిటిషు, అమెరికన్ ప్రభుత్వము లీ సూచనలను పరిశీలించుచున్నవి.

బల్గేరియాతో యుద్ధం చేయకున్నా, రష్యాకు అంకారాలో జరుగుచూవున్న సంప్రదింపుల గురించి యెప్పటి కప్పుడు తెలుపుతూనే వున్నారు.

బల్గేరియానుంచి జర్మను సేనల ఉపసంహరణ :

మాస్కో : బల్గేరియాలో విడిసివుండే జర్మను సేనలయొక్క ఉపసంహరణ ప్రారంభమైనదని బల్గేరియా వార్తాసంఘం ప్రకటించిన వార్తను మాస్కో రేడియో 28 తేది బయల్పరిచింది. ఈ ఉపసంహారం రొద్దిరోజుల్లో ముగుస్తుందని కూడా ప్రకటించబడింది.

ఇటలీలో శత్రు తిరోగమనం

ఇటలీ, ఆగస్టు 28 : మిత్రసేనలు యింకా గాతిక్ దుర్గశ్రేణివైపు ఉపసంహరిస్తున్న శత్రుదళాలను వెన్నాడుచున్నవి. మనవారు మంచి స్థావరాలు ఆక్రమించుకొంటున్నారు. అప్పుమసేన ఫ్లాంటేసీవుకు 4 మైళ్ల ఉత్తరమున 6 మైళ్లు తూర్పున పురోగమించెనని మిత్ర యుద్ధకార్యాలయ ప్రకటన దెలుపుచున్నది. (రాయిటరు)

సెలిబస్ వద్ద 4 శత్రునావల నష్టం

నైరుతి పెసిఫిక్ ఆగస్టు 28 : సెలిబస్ వద్ద ఒక విమానదాడిలో 4 శత్రు వర్తకనావలు వెయ్యిటన్నులు బరువుకలవి నాశమొనర్పబడెనని జనరలు మకార్థరు ప్రకటన దెలుపుచున్నది. రాయిటరు.

పోలిషు ప్రభుత్వ సూచనలు

సరిహద్దుల నిర్ణయం యుద్ధానంతరంవరకు వాయిదా

లండన్, ఆగస్టు 28: పోలిషు ప్రధాని మికొలాజిక్‌గారు సోవియటు ప్రభుత్వానికి పంపదలచిన సూచనలపైన పోలిషు స్వాతంత్ర్య విప్లవోద్యమ నాయకుల అభిప్రాయాలు అందినట్టు రాయిటరు వార్తా విలేఖరి తెల్పుతున్నాడు. ప్రధాన సూత్రములపై ఈఅభిప్రాయాలు అనుకూలంగానే వున్నవట. మంగళ్వారం నాడు మరొక మంత్రివర్గ సమావేశం జరిగినమీదట పోలిషు సూచనలను మాస్కోకు పంపుతారు. పోలిషు ప్రభుత్వంవారు సోవియటు ప్రభుత్వంవారికి సమర్పించబోతున్న సూచన లెట్టివనగా, యుద్ధానంతరం రష్యాకు, పోలెండుకు స్థిరమైన పొత్తు ఏర్పడేటందుకు ఒక ప్రాతిపదిక సూచింపబడినది. సరిహద్దులతుదినిర్ణయం యుద్ధాన తరం వరకు వాయిదావేయబడినది. మికొలాజిక్‌గారు వార్సాలో ఏర్పరచబడ్యోయే కొత్త ప్రభుత్వంలో ప్రస్తుత పోలిషు ప్రభుత్వంలో నాలుగు డెమోక్రాటికు పక్షములు పాల్గొంటున్న పద్ధతిమీదనే కమ్యూనిస్టు పక్షంకూడా ప్రాతినిధ్యం కలిగివుంటుంది. ఇదేప్రకారం సోవియటు ప్రభుత్వం యొక్క అంగీకారం బడసిన పోలిషు జాతీయ విమోచనసంఘానికి కూడా ప్రాతినిధ్యంవుంటుంది. పోలెండు విముక్తిగాంచిన పిమ్మట ప్రజాభిప్రాయాను గుణ్యంగా రాజ్యాంగ పరిష్కారం జరుగుతుంది.

బల్గారియాలో తు గభద్రపై నీరిగుప్పదేశనూకరోడుపై నొక వంతెన చింత ఒక వంతెన కట్టుటకును ప్రభుత్వం జిల్లా బోర్డుకు రూ 10,000 గ్రాంటు చేసెను.

మార్నెల్స్: నాజీ లొంగుబాటు

స్విస్‌సరిహద్దులో అమెరికన్ సేనలు

లండన్, ఆగస్టు 28: దక్షిణఫ్రాన్సులో మార్నెల్స్‌లోని జర్మన్ సైనికదళం అస్త్రసన్యాసంచేసి లొంగిపోయింది.

అమెరికన్ గస్తీదళాలు జెనీవాకు దక్షిణంగా మూడుమైళ్లదూరంలో వున్న సెర్లీ వద్ద స్విస్ సరిహద్దును చేరినవి. ఆంటీబ్స్ మొదలు రోన్ వరకు 134 మైళ్లదక్షిణ ఫ్రెంచితీరం ప్రస్తుతం మిత్రసేనల స్వాధీనంలో వున్నది.

30,000 మంది ఖయిదీలు

అమెరికన్ సప్తమసైన్య భాగాలు మోంటెల్లిమార్ సమీపంలో రోన్‌నదిని చేరినవని మెడిటరేనియన్ కార్యాలయ ప్రకటన. ఈమిత్రపురోగమనసందర్భంలో జర్మనులకు విశేషనష్టాలు కలిగినవి. టూలాన్, మార్సెల్స్ పట్టణాలలో 7000 మందికి పైగా జర్మన్ సైనికులు ఖైదీలుగా పట్టుపడినారు. దక్షిణఫ్రాన్సు మొత్తంలో 30,000 మందికి పైగా శత్రుసైనికులు ఖైదీలుగా చిక్కిరన్నమాట అమెరికన్ సేనలు వారనదిని చాలాచోట్ల చేసినవి.

జర్మన్ తిరోగమనం

జనరల్ బ్లాస్కిలిట్జ్ 19 వ జర్మన్ సైన్య భాగాలు చెల్లాచెదరై రోన్‌నదిలోయద్వారా మాంటెనిమార్‌కు ఉత్తరంగా వేలకొద్దీ పలాయనం సాగిస్తున్నవి. ఈసేనలు తిరోగమిస్తున్న దారిలోనే లియాన్నగరం వున్నది ఫ్రెంచి గొరిల్లాదళాలు దీన్ని వశపరుచుకొన్నట్లు ఇది వరకే వార్త వెలువడింది. పైగా దారి పొడుగునా ఫ్రెంచి గొరిల్లాసేనలుకూడా వున్నవి. రోన్‌నది తూర్పు ఒడ్డుపైగా సాగుతున్న ఈ తిరోగమనంలో దాదాపు 15,000 మంది జర్మన్ సైనికులు పాల్గొంటున్నారు. వీరిలో కొన్ని పాజెన్ దళ భాగాలుకూడా వున్నవి.

టులాన్, మార్సెల్స్ నగరాలలో 8000 మంది జర్మన్ సైనికులు నష్టపడి వుంటారని జర్మనుల అంచనా. తిరోగమిస్తున్న జర్మన్ సైనికులు ఫ్రెంచి స్త్రీపురుషులను, బాలబాలికలనూ నానా హింసాపెడుతున్నట్లు వార్తలు వస్తున్నవి.

దక్షిణ ఫ్రాన్సులో ఫీర్స్ అనే పట్టణాన్ని ఫ్రెంచి గొరిల్లా సైనికులు పట్టుకున్నారు.

నంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

ఫ్రె. ప్రభుత్వాధికారం డీగాల్‌కు సంక్రమించెనా?

జనరల్ డీగాల్‌కు పెటాన్ వ్రాసినలేఖ ప్రాధాన్యం

[ఒక ప్రత్యేకవిలేఖరి]

లండన్, ఆగస్టు 29 : జనరల్ డీగోల్ పారిస్ నగరంలో విజయప్రదేశం జరిపాడు కాబట్టి ఇకకొన్ని రోజులలోనే, అద్భుతమైన సంఘటనలు జరగవచ్చు. మార్షల్ పెటాన్ జనరల్ డీగోల్‌కు వ్రాసినలేఖ త్వరలో ప్రకటితం కావచ్చు. ఫ్రెంచి ప్రభుత్వానికారాన్ని పెటాన్ డీగోల్ పరంచేశాడని నమ్మకంగా తెలుస్తున్నది. జనరల్ డీగోల్‌కు అందవలసిన ఈ లేఖను పోప్ భద్రంగా వుంచి అందజేయవలసిందని మార్షల్ పెటాన్ మాడ్రిడ్ లాపాప్ నన్సియోకు ఇచ్చాడనికూడా తెలుస్తున్నది. ఇది చాలా ముఖ్యమైన లేఖ అనీ, బ్రిటిష్ ప్రధాని చర్చిల్ పాపుకు దర్శించడానికీ ఈలేఖకూ సంబంధం వున్నదనీ రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.

తాత్కాలిక ప్రభుత్వాన్ని మిత్రప్రభుత్వాలు గుర్తించేటట్లు చేసుకోవాలనే తర్జనభర్జనలోకుండానే, జనరల్ డీగోల్ ఈ లేఖపై ఆధారపడి ఫ్రాన్సుపై అధికారాన్ని స్వీకరించవచ్చు. ఫ్రాన్సు అచిరకాలంలోనే యుద్ధాత్పూర్వస్థితికి రాగలదని పారిస్ ప్రజలు డీగోల్ హామీపైతం ఇవ్వడంగతు నార్హమైన విషయం.

ఇక త్వరలోనే యెక్కడ చదవబోయినా రష్యా, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు అనే నాల్గు పేర్లు కనవస్తుంటవి; వినవస్తుంటవి.

విషీ మంత్రులకు ఆశ్రయము

స్విస్ ప్రభుత్వానికి నాజీల విజ్ఞప్తి

లండను, ఆగస్టు 26 : లవాల్, మున్నగు విషీ మంత్రులకు ఆశ్రయం ఇవ్వవలసిందని బెర్నులోని నాజీ రాయబారి డాక్టరు ఓటోకోపల్ స్విట్జర్లాండు ప్రభుత్వాన్ని కోరినట్లూ, స్విస్ సమాధానం విషయమై స్వీడన్ ప్రభుత్వం శ్రద్ధతో వేచియున్నదనీ డెయిలీ టెలిగ్రాఫ్ స్టాకోమ్ విలేఖరి వ్రాస్తున్నాడు.

స్విస్ ప్రభుత్వం అనుకూలంగా జవాబిస్తే, దాన్ని ఆధారంగా తీసుకొని, నాజీలు తమ్ముకూడా అలాగే అడుగుతారా అని స్వీడన్ ప్రభుత్వ వర్గాలవారనుకుంటున్నారు.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.

ప్యాక్టరి
మధురరోడ్డు
తిరుచినాపల్లి

UNITED CHEMICAL
ELECTRIC DIAMONT

కార్యాలయము
129.పెద్దబజారు
తిరుచినాపల్లి.

చంద్రా క్వాలిటి వజ్రములు

ఆభరణములకు ప్రసిద్ధి చెందినవి

నమ్మకమైన సీక్ లాటు

అన్నిపూళ్లలో పరాయివ్యాపారులవద్ద దొరకును

మోతిరి.శ్రీరాములు శెట్టి.
M.S.కృష్ణమూర్తి శెట్టి.
భాగస్వాములు
N.ఆదినారాయణ శెట్టి.
N.రంగరాజులు నాయుడు.

WANTED

WANTED CANDIDATES FOR TRAINING for civil Railway jobs. Monthly Scholarship & Rail Fare. Apply with stamp to:—The Superintendent, Railway Training school, Ambala City.

కావలెను

స్వైటర్లు, సాకులు పగయిరాలకు అల్లికపూలు అమ్ముటకు ఏజంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు: INDUSTRIAL CORPORATION, Panipat (Punjab).

పీపుల్సు యిన్సురెన్సు కంపెనీ, లిమిటెడ్.
మద్రాసు బ్రాంచి: 30, మూర్ స్ట్రీట్, జి. టి., మదరాసు.
మా తాలూకు రోజుకు ఒకఅణా పాలిసీలను అమ్మి మీరు సులభంగా డబ్బు సంపాదింపవచ్చును. ఇంతవరకు 30,000 పాలిసీలకు పైగా అమ్ముడుపోయినవి. బాగా పనిచేయువారికి జీతం, కమీషన్ రెండూ యివ్వబడును. వివరములకు నేడే మేనేజరుపేర వ్రాసి తెలిసికొనుడు.

ప్రకటన

ఇందుమూలముగా ఎల్లరకు తెలియజేయునదేమనగా, గుడివాడ కాపురస్తుడున్నూ, నాకొమార్తెను యిచ్చినందున నాకు అల్లుడును అగు అన్నపురెడ్డి గుర్నాథం, యితని చెల్లెలు అంకాళ్లు కలసి నాకొమార్తెపు చాల జబ్బుగా యున్నదని నన్ను చిలకలూరిపేటనుండి గుడివాడకు పిలిపించి అర్ధరాత్రివేళ నాకు మత్తుసంబంధమగు పానీయము త్రాగించి నాకు స్పృహ తప్పునట్లు చేసి నా బొటన వ్రేలిముద్రలు వేయించినట్లుగా నాకు స్పృహ తెలిసినతరువాత నా వ్రేలును వాండ్లు తుడిచినను అంటియున్న కొటుకనుబట్టి తెలుసుకొన్నాను. ఈ విషయము నాఅల్లుని అతని చెల్లెలు అంకాళ్లును ఆడుదుగా సరియైన సమాధానము చెప్పక నన్ను పంపివారు. నాకు మూడు యకరముల భూములును, ఒక యిల్లువగైరా యున్నవి. అవి నేను ఎవరికిని ఎట్టివంటి వ్రాతమూలకముగా వ్రాసియివ్వలేదు. అట్లు ఎవరైనను వ్రాయించుకున్నను, వ్రాయించుకున్నవారు ఎటువంటి అన్యాక్రాంతములు చేసికొన్నను ఎవరికిని యెంతమాత్రము చెల్లసేరవు.

అన్నపురెడ్డి పిచ్చినిశాని,
చిలకలూరిపేట.

చెంకాయ, అరటిపండ్ల వ్యాపార వివరములకు
జి. సర్వణ పిళ్లై,
తిరువిళనల్లూరు పోస్టు,
వయా — తిరువడమదురై,
తంజావూరు జిల్లా.

బెంగాల్ నాగపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్.
(ఇంగ్లండులో యిన్‌కార్పొరేటు కాబడినది)

పూరీలో పిత్రీపుక్ మేళ ఉత్సవమునకు రైలుప్రయాణ నిషేధం

భారతదేశ రక్షణ నిబంధనల ననుసరించి, ఒరిస్సా ప్రభుత్వమువారిచే జారీచేయబడిన ఉత్తర్వుప్రకారము, దిగువ తెలిపిన స్టేషనులమధ్య పూరీలో జరుగు పైపుష్పవమునకు పోవుచున్నట్లు తలంచబడిన యెవరికైనను రైల్వేవారు టిక్కెటు యివ్వరు.
కటక్, బలుగాన్ మధ్య స్టేషనులన్నిటికిని (రెండుస్టేషనులు సహా). డెలాంగ్, పూరీ స్టేషనులమధ్య అన్ని స్టేషనులకును (రెండుస్టేషనులు సహా) 1944 సెప్టెంబరు 8-వ తేదీమొదలు 17-వ తేదీవరకు (రెండుతేదీలుసహా). కటక్ - పూరీ - బలుగాన్ సెక్షనుల మీద ఏరెండుస్టేషనుల మధ్యస్టేషనుకైనను ప్రయాణముచేయు ప్రయాణీకులకు యీనిర్బంధము వర్తించదు.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

వేణి హైర్ టానిక్

సమస్త తలవ్యాధులను నివారించి వెంట్రుకలను పెంచుటకు వేణి తప్ప మరొకటి నేవాడుడు.
తయారీదారులు:
మోహన్ కెమికల్ వర్క్సు
(రిజిస్టర్డు)
బెజవాడ.

గంటల పంచాంగం

తారణ సం॥ భాద్రపద శు॥ ఏకాదశి 1944 సం॥ ఆగస్టు 30 బుధవారం.
బు॥ ఏ వ 10-49 వ్రా॥ ప 1-29 వర్జ్యం రా 9-12 మొ 10-45 కు.
శు॥ ద్వాదశి ఆగస్టు 31 గురువారం.
గు॥ ద్వా వ 9-18 ఉ॥ మా॥ ప 12-39 వర్జ్యం సా॥ 4-28 మొ 6-20 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ భాద్రపద శు॥ ఏకాదశి బుధవారము

శాంతిసంరక్షణ

అమెరికా అధ్యక్షుపదవికి రిపబ్లికను అభ్యర్థిగ పోటీచేయుచున్న గవర్నరు డ్యూయిగారు, శాంతి సంరక్షణవిషయమై బ్రిటను అమెరికా రష్యాలమధ్య జరుగుచున్న ఆలోచనల గూర్చి ఇటీవల నే ఒక హెచ్చరిక గావించిరి. శాంతి రక్షణయను నెపముతో యుద్ధము నందు విజయము గాంచిన బలవంతమైన పెద్దరాజ్యములు చిన్నరాజ్యములపై అధికారం చలాయించుటకును, ప్రపంచాధిపత్యం వహించుటకును, ప్రయత్నించిన అది సంక్షోభమునకు దారితీయు ననియు, స్వాతంత్ర్య ప్రియులగు అమెరికనులు ఈ పరిణామము నెన్నటికిని సహింపరనియు వారు స్పష్టపరచిరి. ఇట్టి భయములు కేవలము నిరాధారమైనవనియు, సంప్రదింపులు జరుపుచున్న ఏ రాజ్యము కూడ ప్రపంచాధిపత్యమును కాంక్షించుట లేదనియు అమెరికా కార్యదర్శి కార్డెల్ హల్ గారు ప్రత్యుత్తరము ప్రకటించిరి.

కాని కడచినవారం డంబర్టను ఓక్సునగరంలో శాంతి సంరక్షణ విషయమై ఆలోచనలు సలుపనమాత్రమైన బ్రిటను అమెరికా రష్యా ప్రతినిధులు గావించిన ప్రసంగములను ఇంచుక సూక్ష్మదృష్టితో పరిశీలించిన డ్యూయిగారి భయము కేవలము నిరాధారమైన దని తలచుటకు వీలులేదు.

శాంతి సంరక్షణ కార్యక్రమం మూడుభాగాలుగ విభజింపబడినది. ఒకటి ప్రస్తుతం జరుగుచున్న సంగ్రామంలో ఓడగొట్టబడిన రాజ్యములు మరల తలయెత్తకుండునట్లు చేయుట. రెండవది భవిష్యత్తునందు ఏ రాజ్యముకూడ దురాక్రమణమునకు గడంగని విధమున తగు కట్టుదిట్టములను గావించుట. మూడవది శాంతికి భంగ మేర్పడని విధమున ప్రపంచ వ్యవస్థ నేర్పరచుట. సభలో గావింపబడిన ఉపన్యాసములను రష్యావారి ప్రణాళికను పరిశీలించిన మొదటి రెండు అంశములనే వారు ప్రాధాన్యంగ పరగణించి రనియు, శాంతికి స్థిరమగు పునాదుల నేర్పరచువిషయమై ఎక్కువశ్రద్ధ, ఆసక్తి ప్రకటించ లేదనియు స్పష్టమగుచున్నది.

శాంతిరక్షణ విషయమున కార్యవిధానం నిర్ణయించి అమలు జరుపు అధికారం సమిష్టిగ అన్ని రాజ్యములు వహింపకూడదనియు, శాంతిరక్షణకై ఏర్పడు సంస్థ యొక్క కార్యవర్గములోని రాజ్యములకే ఇది చెందవలయు ననియు రష్యా ప్రణాళికలో సూచింపబడినది. కార్యవర్గము గావించు నిర్ణయములకు చిన్నరాజ్యములు బద్ధులై, ఆర్థిక పుటాంకులు మున్నగునవి అమలుజరుపవలయుననియు, ఇతర విధములకూడ తోడ్పడు చుండవలయు ననియు విధింపబడినది. ఈ విధమున శాంతి స్థాపనకార్యంలో నిర్ణయములు గావించు బాధ్యతాధికారములు పెద్దరాజ్యములకు, వాటిని పాలించు విధి చిన్నరాజ్యములకు అంటకట్టబడినది. ఇది పెద్దరాజ్యములు ప్రపంచాధిపత్యం వహించుటకు ప్రయత్నించుటకాక మరేమగునో చెప్పజాలము.

అంతర్జాతీయ సభలలో పాల్గొను అన్ని రాజ్యములకు సమానప్రతిపత్తి యుండునను సూత్రమును అందరు అంగీకరించుచున్నారు. కాని అన్నిసభలలోను బలవంతమగు పెద్దరాజ్యములకు సమ్మతమగు నిర్ణయములే జరుగుచుండును. ఇటీవల జరిగిన ప్రపంచ ఆర్థికమహాసభలో భారతదేశపు ప్రతినిధులు తెలిపిన అనుభవములను బట్టి, చర్చలలో పెద్దరాజ్యముల అవసరములకే ప్రాధాన్యం ఇవ్వబడుననియు, చిన్నరాజ్యముల కోరికలు న్యాయమైనవి యైనను, కేవలము సానుభూతి ప్రకటనతో సభవారూరకుండ రనియు స్పష్టమైనది. "భారతదేశపు ప్రతినిధులు గావించిన సూచనలు ఆర్థికదృష్టితో పరిశీలించిన అన్నివిధముల అంగీకరింప తగిన వని అందరు అభిప్రాయపడినను రాజకీయ కారణముల వల్ల ఈ కోరికలు తోసివేయబడిన వ"ని భారత ప్రతినిధులు చెప్పియున్నారు. శాంతిసంరక్షణ విషయమున కూడ పరిస్థితు లిదే విధమున నుండగలవు. చిన్నరాజ్యముల సూచనలు న్యాయసమ్మతముగ నున్నను, పెద్దరాజ్యముల మాటయే సాగుననుట తథ్యము.

మూడురాజ్యముల ప్రతినిధుల ఉపన్యాసములయందును, రష్యావారి ప్రణాళికయందును ఎచ్చట చూచినను స్వాతంత్ర్యరాజ్యముల ప్రస్తావన మాత్రమే యున్నదిగాని వలసరాజ్యములు, పాలిత రాజ్యములు, మాండేటరి రాజ్యములు హోదా గూర్చి గాని అందలి ప్రజల హక్కుల గూర్చి గాని ఎట్టి ప్రస్తావన కనుపడుట లేదు. అంతర్జాతీయ సభలలో జరగు ఆలోచనలు, చేయబడు నిర్ణయములు ఐరోపారాజ్యములను దృష్టియందుంచుకొనియే గావింపబడుచున్న ఏని, పెక్కుమంది తెలిపిన ఆక్షేపణలు సత్యమైన వని తలచుటకు ప్రతి అంతర్జాతీయసభ అనుభవములు అవకాశము నొసగుచున్నవి. మానవ స్వాతంత్ర్య స్థాపనయే ప్రధానయుద్ధాశయమని గావింపబడు ప్రకటనలు కేవలము బూటకమని సందేహింపక తప్పదు.

సుస్థిరమగు శాంతిస్థాపనకు, తద్రక్షణకై ప్రజాకోటిలో దృఢసంకల్పము కలుగజేయవలయు ననిన స్వార్థపరత్వము స్వలాభకాంక్షతోకూడిన ఇట్టి సంకుచిత విధానములు నిష్ప్రయోజనమైనవి. విస్తీర్ణమగు భూభాగములపై పాలన సలుపుచు, వాటి సంపదలను అనుభవింపవలయు ననుకాంక్ష ఇకను పెద్దరాజ్యములను నావరించి యున్నదని నిస్సందేహముగ తేలుచున్నది. మానవ స్వాతంత్ర్యమే పరమార్థమను దృష్టి వారికింకను గోచరింపలేదు. స్వాతంత్ర్యాదర్శముల గూర్చి చర్చించుగారు ఖండాంతరములందు ఉత్తేజకరము లగు ప్రకటనలను గావించుచున్నారే గాని, బర్మా భారతదేశముల భవిష్యత్తు విషయమై బ్రిటిష్ ప్రభుత్వమువారు ఇంతవరకు ప్రజలను సంతృప్తిపరుపగల విధానమును ప్రకటింపలేదు. రాజకీయ ఆర్థిక సాంఘిక విషయములందు మానవాభివృద్ధిని నిరోధించు పరిస్థితులను పూర్తిగ అంతరింపజేయ నంతశాలము ప్రపంచములో అశాంతి వ్యాప్తికి బీజములు నిలచియుండ గలవు.

జాతులపట్లను, వర్ణములపట్లను వివక్షత చూపు రాజ్యములు, శాంతిస్థాపనకై ఏర్పడు అంతర్జాతీయ సంస్థలో సభ్యత్వమునకు అనర్హములని రష్యా ప్రణాళికలో ఒక నియమము సూచింపబడినది. డంబర్టను ఓక్సులో రష్యా ప్రతినిధులు ఆ విషయమై ఎంతటి పట్టుదల చూపెదరో తుదకు సమన్వయం ఏ విధముగ కుదురునో చూడవలసియున్నది.

నూలు రేషనింగు ప్రారంభం

మదరాసు, ఆగస్టు 29: మదరాసు నగరంలో నూలు రేషనింగు నిన్నటినుండి ప్రారంభమయినది. రాష్ట్రీయ టెక్స్టయిలు కమిషనరు ఎస్. వెంకటేశ్వరనుగారు వర్తకులందరి సభను నూలు వర్తకుల సంఘ భవనంలో సమావేశపరచి ఈవిధానం బోధపరచిరి. కొన్ని నెలలకుండి నూలుఎచ్చటను దొరకలేదనియు, నేతగాండ్రకు చాల చిక్కుగానున్నందున ఈవిధానము అవసరింపబడినదనియు కమిషనరుగారు చెప్పిరి. దీనివలన అందరికి సరిసమానంగా నూలు అందజేయు దలచితి మనియు, పెర్మిటులున్నాగూడ నూలు యీరాష్ట్రంనుండి యితరరాష్ట్రాలకు పంపబడదనియు, మిల్లులనుండి నిర్ణీతస్థలములకే పంపబడునని యు చెప్పిరి. ఈ క్రొత్త స్కీమునకు మదరాసు నగరవర్తకులు తోడ్పడుచున్నట్లు బిల్లులు తోడ్పడుటలేదనియు చెప్పిరి. మిల్లునుండి 100 మైళ్ల పరిమితి నిర్ణయం యిపుడు తొలగించబడినదనియు, మిల్లునుండి సరకు తెప్పించుకొనువారు నూటికి 8 చొ॥ న కోటాదారు 5½, టోకు వ్యాపారస్తుడు 7½, చిల్లర విక్రేత 15 లాభం తీసుకోవచ్చునని. పదిహేనురోజులకు పరిపడా సరకు వివిధప్రాంతాలకు పంపబడునని యు, ఒకేస్థలమునకు ఎక్కువసరకు పంపబడ్డదనియు కమిషనరు తెలిపెను.

నౌకాదళాధిపతి

మదరాసు, ఆగస్టు 28: వైసు అడ్మిరలు జె. హెచ్. గాడ్ఫ్రిగారు, రాయలు ఇండియను నౌకాదళాధిపతి యీ వూరులో నిన్న మొన్న రెండు బహిరంగ సభలందు పన్యసించి, ఇండియాయొక్క నౌకాదళం వృద్ధిపొందవలసిన అవసరం తెలిపి, నౌకాదళంలో చేరుటకు ఎక్కువమంది యువకులు కావలె ననిరి. మదరాసువాసు వైసులేకుళాళులో మంచి తెలివితేటలతో పనిచేస్తున్నా రనిరి.

నేడు ప్రభుత్వ కార్యాలయమునందు పత్రికావ్రతినిధుల సభ జరిపి, అనేక ప్రశ్నలకు బదులుచెప్పిరి.

మందుల వర్తకుల సభ

మదరాసు కెమిస్టు డ్రగ్గిస్టుల సభ ఆదివారం సౌందర్యమహాలులో జరిగినపుడు టి. శివశంకరుగారు, జెవలపుమెటులు కార్యదర్శి డ్రగు కంట్రోలు ఆర్డరు లోపరిహింతం కాదనియు, దానిగూర్చి వచ్చిన విన్నపము లన్నింటిని ప్రభుత్వంవారు పరిశీలించు చున్నారనియు తెలిపిరి. దొంగవ్యాపారం సాగకుండా వర్తకులు తోడ్పడవలెననిరి.

డా॥ నియంతుల్లాగారు, మేయరు అధ్యక్షత వహించి మందులు ప్రాణరక్షణ కవసరమయిన పనియు, వాటిని దాచియుంచి, అడిగినవారి కిర్వక దొంగవ్యాపారం చేయడం న్యాయం కాదనియు చెప్పిరి.

శ్రీరామమోహనాయుర్వేద కళాశాల—గుంటూరు

ఆయుర్వేద ప్రవేశకత్వ (ఎంట్రన్స్) గాని, ఆంధ్రవిశ్వ విద్యాలయమున నూర్నుగు నేర్పరచబడిన ఆయుర్వేద విద్యాప్రవీణగాని చదువవలసిన "5" గురు విద్యార్థులకు ఈ కళాశాలయందు సుచితమగు భోజన సౌకర్యము చేయబడునని, దరఖాస్తులు ఈ ఆగస్టు 31 వ తేదీలోగా ప్రిన్సిపాల్ గారికి పంపుకొనవలయునని కళాశాలాధికారులు ప్రకటించుచున్నారు.

శ్రీ కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ జన్మదినోత్సవం

కవిసమ్రాట్టు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారికి సెప్టెంబరు 10 వ తేదీన ఏబదియవ జన్మదినోత్సవమును గుడివాడలో పౌరుల తరఫున జరుపుటకు నిశ్చయింపబడినది, అని డాక్టరు ముదునూరి సుబ్రాజు ప్రభృతులు ఒక ప్రకటన గావించుచున్నారు.

ప్రపంచ ద్రవ్యనిధి

స్కీములో ఇండియా చేరాలి

సర్ షణ్ముఖంచెట్టిగారి ప్రకటన

మద్రాసు, ఆగస్టు 28: బ్రెటన్ వుడ్సులో జరిగిన ప్రపంచ ఆర్థిక మహాసభకు భారత ప్రతినిధులలో నొకరుగా వెళ్లిన సర్ ఆర్. కే. షణ్ముఖం చెట్టిగారు నేడు పత్రికావిలేఖరితో మాట్లాడుచు యిట్లు చెప్పిరి:

భారతదేశమునకు సంబంధించిన కొన్ని ముఖ్య అంశములను ప్రపంచ ద్రవ్యనిధి స్కీములో మనము చేర్చవలసియున్నది. ఐనను యిట్లు చేర్చుటవలన, నిధినిర్మాణము విషయమై గావింపబడు తుదినిర్ణయము భారతదేశ క్షేమమునకు విఘాతముగా నందు ననితలపరాదు. భారత ప్రజలు స్కీమును జాగ్రత్తగా పరిశీలించి ఒక పెద్ద అంతర్జాతీయ సంస్థలో చేరకుండుట భారతదేశమునకు క్షేమమా అను విషయమై నిర్ణయము గావించుకొనవలెను. ఈ సంస్థ 1945 సం॥ మే 1-తేదీకి కొంతకాలము పూర్వము యేర్పరుపబడనుండుటచే, యిందు విషయమై ఆలోచించుటకు కావలసినంత వ్యవధి కలదు. మరియొక మరము ననుసరించి, తాము నిధిలో చేరవలెనా లేదా అను విషయమును 1945 సం॥ డిసెంబరు 31 తేదీ లోపుగా నిర్ణయించుకొను హక్కు సభలో పాల్గొన్న దేశములవారికి కలదు. ఇందువల్ల యితర దేశముల అభిప్రాయ మెట్లున్నదో గమనించుటకుగూడ మనకు కావలసినంత వ్యవధి యుండును.

కార్యవర్గములో స్థానము

డైరెక్టర్ల బోర్డు కార్యనిర్వహణములో భారతదేశమునకు శాశ్వతముగా ఒకస్థానము దొరుకునట్లు చేయుటకు మేము సర్వ శక్తుల పోరాడితిమి మా ప్రయత్నము విఫలమైనను మన వోట్ల సంఖ్య విస్తారముగా నుండుటచే ఎల్లప్పుడు దానిలో మన కొక స్థానం ముండునని మనము గట్టిగా నమ్మవచ్చును. బోర్డు నందలి 12 గురు సభ్యులలో స్థిరమైన స్థానము లైదు అత్యధిక కోటా కల దేశముల కొసంగబడుచున్నవి. రెండు స్థానములు ద. అమెరికను రిపబ్లికుచే నెన్నుకొనబడిన సభ్యులకొసంగబడుచున్నవి. తక్కిన ర్ స్థానములను యితర సభ్యులెన్నుకొన వలసియున్నది. మనకు 4,250 వోట్లుండుటచే మనకు బోర్డులో తప్పక ఒక స్థానము చేకూరును. ఈవిషయమును విచారించి మనము అంత్యనిర్ణయమును గావించుకొనవలసియున్నది.

స్టర్లింగ్ నిలువలు

స్టర్లింగ్ నిలువలకు సంబంధించిన స్కీములో మార్పులు చేయునవకాశ మంతయు లేదు. మా సూచనలను అమలు చేయుటకు 44 దేశముల అంగీకారముపొందుట దుష్కరము బ్రిటనుతో మనము ఒడంబడిక చేసికొనుటవల్లనే మన స్టర్లింగ్ నిలువలకు సంబంధించిన సమస్య పరిష్కారము కావలసియున్నది.

ప్రశ్న: తాత్కాలిక సమయములో స్టర్లింగునిలువలు చేరుకొను విషయమై మీ సమష్టి ప్రకటనలో మీరు హెచ్చరిక గావించియుంటిరి. మన చర్యవల్ల యిట్లు జరగకుండ యెట్లు చేయగలమో తెలిపెదరా?

ప్ర: ద్రవ్యనిధిస్కీము నమస్కరించి, సభ్యత్వముకల ప్రతిదేశము తమ చలామణి నాణెములు యితరదేశముల చలామణి నాణెములలోనికి నిరాటంకముగా మారునట్లు చూచు బాధ్యతను తలదాల్చవలసియున్నది. కాని తాత్కాలిక సమయములో (ఇది ఐదేండ్లవరకు విస్తరింపవచ్చును.) సభ్య దేశములు ఈబాధ్యతలను తప్పనిసరిగా నిర్వహింపవలసిన అవసరములేదు. ఈ మరమును ఇంగ్లండు తన స్వలాభమునకు తప్పక ఉపయోగించుకొనును. ఆచరణలో దీనివలన కలుగు ఫలిత మేమనగా, మన అంతర్జాతీయ వాణిజ్యం మూలకముగా యుద్ధానంతరము లండనులో స్టర్లింగ్ రూపమున మన ధనము పేరు కొనసేనే, ఇట్లు మనము ఆర్జించిన స్టర్లింగు గూడ స్తంభించిపోవును. మనము చేయవలసిన దేమనగా, యుద్ధానంతరమును, తాత్కాలిక సమయములోను జమయేర్పడు స్టర్లింగు నిలువలను యితర దేశముల చలామణి నాణెములలోనికి స్వేచ్ఛగా మార్చుకొన నిత్తునని ఇంగ్లాండు నుండి మనము వాగ్దానము పొందవలెను. బ్రిటిషు ప్రభుత్వమువారు యిట్టి వాగ్దానమును గావింపని యెడల మన వణిక్ సంఘము తమ విదేశీయ వర్తక వ్యాపారముల విషయమున హెచ్చరికతో ప్రవర్తించి, సాధ్యమైనంతవరకు విదేశములకు మనము అమ్మకపరుకులు యితరదేశములచలామణిలో సుండునట్లు చూడవలెను. మనవర్తకులు ఈ విధముగా చేయ మొదలుపెట్టినయెడల, ప్రపంచ వాణిజ్యములో స్టర్లింగ్ ప్రాబల్యము తగ్గకుండ చూచుట బ్రిటిష్ ప్రభుత్వమువారికి లాభిసుటచే, మనము కోరు వాగ్దానమును బ్రిటిష్ ప్రభుత్వమువారు తప్పని సరిగా చేయవలసివచ్చును. ఇండియా ప్రభుత్వమువారును, వణిక్ సంఘమును పరస్పర సహకారభావమున మెలంగిన యెడల యిట్టి యేర్పాటు చేయించుట సులభమగును.

బొంబాయిలో నాలుగు వేలమంది కార్మికులు

పంపివేయుటకు ప్రభుత్వం ఆలోచనల్లు

బొంబాయి, ఆగస్టు 28; బొంబాయిలో ప్రస్తుతం నాలుగు వేలపైచిలుకుమంది కార్మికులున్నారు. కొంతకాలమునుండి వీరు బొంబాయిలో తిరుగుచుండుటచే రాజకీయవర్గాలకే కాక, ప్రభుత్వంవారికిగూడ కొంత ఆందోళన కలుగుచున్నది. వీరందరు వ్యక్తిగతంగాను, సమష్టిగాను శాంతంగానే వ్యవహరించుచున్నను వీరి ఉనికివల్ల ప్రత్యేకంగా కొన్ని చిక్కులేర్పడుచున్నవి. ముఖ్యంగ ఆహారపదార్థముల విషయంలో కొరత ఏర్పడినది. ఇతర ప్రాంతములనుండి వచ్చుచున్న గోధుమల బియ్యము తినుటకు వీలులేని మట్టపురకములను చేరినవిగ నన్నవి.

అంతేకాక జిన్నా, గాంధీలు ప్రశాంతంగ పరస్పరము సంభాషణలు జరుపుకొనుటకు అవకాశము నొసగవలయు ననియు, ఎట్టి ఒత్తిడి వారికి కలుగచేయకూడదనియు ఇచ్చటి రాజకీయవర్గముల అభిప్రాయమైయున్నవి. ఈ పరిస్థితులలో ఉభయనాయకులకు ఒత్తిడి కలుగజేయువలయునను సంకల్పంగల ఇంతమంది కార్మికులు ఈ నగరంలో చేరియుండుటవల్ల ఉభయనాయకులు సంభాషణలు తృప్తికరంగ సాగుటకు అవాంతరం ఏర్పడునేమోయను భయం కలుగుచున్నది. రాజమహేంద్రవరం పుష్కరాలకు, పండరిపురంలో ఆషాఢ ఏకాదశి మున్నగు ప్రధాన ఉత్సవాలకే యాత్రికులు పోకూడదని నిషేధపుటుత్తరువులు ప్రకటించిన ప్రభుత్వమువారు ఇంతమంది కార్మికులు బొంబాయిలో సమావేశమగుటను ముందుగనే నిషేధించియుండవలసినదని కొందరు అభిప్రాయపడుచున్నారు. నాయకులకు ఒత్తిడి కలుగజేయవలయునను అభిప్రాయములను కార్మికులు ముందుగనే ప్రకటించి బొంబాయిలోకి వచ్చుచున్నపుడు ప్రభుత్వము ప్రతిక్రియలు గావింపక ఊరకుండినందులకు కొందరు ఆశ్చర్యపడుచున్నారు. బొంబాయిలోని కార్మికులను మరల వారివారి గ్రామములకు పంపివేయు విషయమై తీసికొనవలసిన చర్యలనుగూర్చి బొంబాయి ప్రభుత్వమువారు ఇండియా ప్రభుత్వంవారితో సంప్రదింపులు జరుపుచున్నట్లు తెలియుచున్నది.

జిన్నాగారు కాశ్మీరునుండి తిరిగిరాగానే మిత్రులు అనుచరులు వీరికి విందులు సన్మానములు జరిపిరి. వీటివల్ల కలిగిన అలసట ఫలితంగ జిన్నాగారికి కలిగిన అనారోగ్యము క్రమక్రమంగచక్కబడుచున్నది. వీరు ప్రస్తుతం దుర్బలంగా వున్నా ఆరోగ్యానికి లోటులేదు. ఒకటి రెండు దినములలో వీరు పెలిఫోనుద్వారా గాంధిగారితో మాట్లాడి బొంబాయి సంభాషణల తేదీని నిర్ణయించెదరని తెలియుచున్నది. గాంధిగారితో సంభాషణలను త్వరలో ప్రారంభింపవలయునని జిన్నాగారు ఆతురపడుచున్నారు. (స్వ. వి.)

డాలరులోనికి మారకము

ప్రశ్న: మన స్టర్లింగ్ నిలువలలో కొంతభాగము సైనను డాలర్లలోనికిగాని, మనకవసరమగు యితర చలామణి నాణెములలోనికిగాని మార్చుకొనుట కేమైన మార్గము కలదా?

ప్ర: బ్రిటిషుప్రభుత్వమువారికిని, ఇండియాప్రభుత్వమువారికిని మధ్య సద్భావము నను, పరస్పర సహకారభావమును రాయబారములు జరుగుచో యిది సాధ్యపడునని తలతును. ఇంగ్లండు కేర్పడిన అతి కష్టస్థితిని మనము గుర్తింపవలెను. మన ఆర్థికాభివృద్ధి యెంత అవసరమో ఇంగ్లండు గుర్తింపవలెను. ఇట్టి పరస్పర సద్భావమున్నయెడల మన ఆర్థికాభివృద్ధికి అమెరికానుండి యంత్రసామగ్రి మున్నగువానిని తెప్పించుకొనుటకును, దీర్ఘవాయిదా పద్ధతిని ఇంగ్లండుమన ఋణమును తీర్చునవకాశ మొసగుటకును అనేక మార్గములను కనిపెట్ట వీలగును. ఒక్క ఉదాహరణ నిచ్చెదను. పునర్నిర్మాణమునకును, అభివృద్ధికిని అప్పుడప్పుడు మనము అంతర్జాతీయ బ్యాంకునుండి ఋణము నేయవచ్చును. ఈ ఋణము మూలకముగా చేకూరుద్రవ్యము యంత్రసామగ్రి మున్నగువాని కొనుగోలుకై డాలర్ల రూపమున మనకు లభించును. ఈ ఋణములు 20 సంవత్సరముల పై కాలములో తీర్చదగినవిగా నుండును. ప్రతి సంవత్సరము చెల్లుపెట్టవలసిన ద్రవ్యమును బ్రిటిషు ప్రభుత్వమువారు చెల్లించునట్లు భారతదేశము, ఇంగ్లాండు అంతర్జాతీయ బ్యాంకు ఒడంబడిక చేసికొన్నయెడల ఇట్టి ఏర్పాటు భారతదేశముయొక్క అవసరములను తీర్చునదిగాను, కష్టములను తొలగించునదిగాను వుండును."

భారత ప్రతినిధులు మానవజాతిలో సగంవంతు ప్రజల ప్రతినిధులగుటచే వారి సూచనలు శ్రద్ధగా పరిశీలింపబడినవని సభవారు గ్రహించునట్లు తాము చేయగలిగినది సర్ షణ్ముఖంగారునికి. తమనాయకుడగు సర్ జక్రియెస్ మెహతాగారు తమ సూచనలన్నిటిని సమర్థించినందులకు సర్ షణ్ముఖంగారు సంతసము వెలిబుచ్చిరి.

రుమేనియాలో విజయాలు

బ్రెయిలాను రష్యన్ సేనలు ఆక్రమించాయి

మాస్కో, ఆగస్టు 28: రుమేనియాలో డాన్యూబునదిమీద జర్మనుల బలమైన శిబిరమగు బ్రెయిలాను రష్యనులుపట్టుకున్నారని మార్షల్ స్టాలిన్ ఉత్తరవు ఈదినం తెలిపింది.

నల్లసముద్రతీరపులు స్వాధీనం

నల్లసముద్రతీరంలో టుల్సీ, సులీనా అను ముఖ్యమగు రేవులు జర్మనుల నుండి రష్యన్ సైన్యాలు పట్టుకొన్నాయి. టులీపట్టణం డాన్యూబునది ముఖద్వారంలో నున్నది. సులీనా డాన్యూబు డెల్టాలో కలదు.

మధ్య రుమేనియా వైపు దాడి

రష్యన్ బలాలు ప్రోకానిదగ్గర శత్రుప్రతిఘటన జయించి మధ్యరుమేనియా వైపు ఉద్వేగంతో వెళ్లుచున్నవి. జర్మను రుమేనియా ఖుయిదీలు ఒండొరులతో కొట్లాడుట రష్యన్లు ఆపలేకున్నారు. సోవియటు విమానాలు డాన్యూబు పల్లపు ప్రాంతాలపై ఉగ్రముగా దెబ్బతీస్తూ జర్మనుల పలాయనమార్గాలను బంధిస్తున్నవి.

రష్యనులు పశ్చిమ రుమేనియాలో కాన్స్టాంతియను కొండల ఆడ్డుసుభాగమున 180 మైళ్లరంగం చేజిక్కించుకొనియున్నారని జర్మన్ వార్తాసంఘం సైనికవిలేఖరి దెలుపుచున్నాడు.

జర్మన్ ప్రకటన

జర్మన్ అధికారప్రకటన యిలా దెల్పెను. రుమేనియాలో ప్రుత్ నది యిరువైపులా మనసేనలు శత్రుశ్రేణులను ఛేదించుకొని పోవటానికి భీకరయుద్ధాలు యింకా చేస్తున్నది. శత్రువు దక్షిణ పడమటదిశలలో ముందుకువచ్చి పోరాటాని పట్టుకొనెను. తూర్పు కార్పేతియనుల నుండా హంగరీలోకి రాప్రయత్నించుచున్న రష్యనులపై జర్మన్ హంగేరియన్ దళాలు సాగిస్తున్న తిరుగుబాటులు అభివృద్ధి గాంచుచున్నవి. పియట్రానీంటులకద్దను అక్కడికి వాయువ్యములోను సోవియటు దాడులు విఫలమైనవి. యీ రెండు చోట్లు జానీకి 60 మైళ్లలో నున్నది.

బారనోవు పశ్చిమాన బలమైన తిరుగుదాడులు, దెబ్బకొనుటలో నేదాడులు సాగుతున్నవి. విస్తులానాహనదులమధ్య సోవియట్లు తమ పెద్దయెత్తుదాడులను జరుపుచూ ఉత్తరానికి బోబర్ చేరుకున్నారు. అనేక గండ్లను జర్మనులు మూయగల్గిరి.

మిత్రమానాలు ఎసుపైలీమా లోని డ్యూయిస్బర్గు ఎండెన్, యింకా అనేక స్థలాలను బాంబు చేశాయి.

సంధిషరతుల స్వభావం

వాషింగుటన్, ఆగస్టు 28: మిత్రరాజ్యాలతోబాటు ఇంచుమించు సమానమైన యుద్ధ భాగస్వామిగా రుమేనియాసంధి అంగీకరించే పద్ధతిని మాస్కోలో సంధిజరుగబోతున్నదని విమర్శజ్ఞులు తలుస్తున్నారు. ట్రాన్సిల్వేనియా రుమేనియాకు తిరిగి లభించే ఆశమీద ఈ పరతులద్వారా రుమేనియాకు కలగటానికి అవకాశమున్నదట.

బల్గేరియా యుద్ధంలోనుంచి తప్పుకోటానికై బేరమాడుతూ వుండటంచేతనూ, రుమేనియావలె జర్మనులను తనదేశంనుంచి తరిమివేయక పోవటంవల్లనూ, బల్గేరియా విషయంలో మాత్రం మిత్రులింత ధారాళంగా వుండక, కొంత కఠినమైన వైఖరిని అవలంబిస్తారని తెలుస్తుంది.

మాస్కోలో జరగబోతూవున్న రుమేనియా సంధిషరతులప్పుడు అమెరికా ప్రభుత్వ ప్రతినిధులు కూడ హాజరై వుంటారు అని కార్డెల్ హల్ గారు ప్రకటించారు. ఈ విషయంలో రష్యా ముఖ్యభాగ్యతను నిర్వహించుకున్నప్పటికీ, ప్రస్తుతస్థితి వరకు జరిగిన విషయములు యావత్తూ అమెరికా ప్రభుత్వంవారికి తెలియజేయబడుతూనే వున్నవన్నారు.

విదేశాలకు గుడ్డల ఎగుమతులు తగ్గించాలి

భారత వాణిజ్య సంఘం సూచన

కలకత్తా, ఆగస్టు 28: కలకత్తా భారత వాణిజ్య సంఘంవారు నేడు వస్త్రముల కమిషనర్ యం. కె. వెల్లాడిగారిని చూచి నప్పుడు దేశంలోని గుడ్డల పరిశ్రమ విషయమై చర్చ జరిగినది ప్రజల వినియోగానికి గుడ్డ చాలక పోవటంచేత, దేశంనుంచి యెగుమతి చేసే గుడ్డను 60 కోట్ల గజాలనుంచి 30 కోట్లకు తగ్గించ వలసిందని వాణిజ్యసంఘంవారు సూచించారు. శత్రు రాజ్యాధికారంనుంచి విడుదల చేయబడిన స్వతంత్ర రాజ్యాలకు ఇండియాన

తిరుపతిలో బాలికలకు సెకండరీ పాఠశాల

తిరుపతి పురపాలక సంఘం తీర్మానం

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, ఆగస్టు 26: నిన్నటి దినము సాయంకాలము తిరుపతిపురపాలక సంఘ సభ్యుల సాధారణ సమావేశము, ఉపాధ్యక్షులు శ్రీ కె. హెచ్. అబ్దుల్ మజీద్ సాహెబ్ అధ్యక్షతక్రింద జరిగెను.

తిరుపతిలో పురపాలకసంఘము వారు బాలికలకు సెకండరీ పాఠశాల స్థాపించవలసినదిగా, సంఘమువారు స్థాపించుటకు నిశ్చయించిన ప్రభుత్వమువారే, పురపాలక పాఠశాల కట్టడములను తీసుకొని స్థాపించుచురని ప్రభుత్వమువారు వ్రాసియుండిరి. అందుపై పురపాలక సంఘమువారు ప్రభుత్వమువారే పాఠశాల స్థాపింపవలయునని, దానికి కావలసిన కట్టడములను యితరసౌకర్యములను చేయబడునని తీర్మానించిరి.

టౌన్ ప్లానింగుపనులు చేయుటకు ఒప్పందీని నియమింపవలయునని స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టరువారు పురపాలకసంఘమువారిని కోరియుండిరి. అందుపై పురపాలకసంఘము ఈ విషయమును నిర్ణయించుటకు ఒక నెల గడువు యివ్వవలసినదిగా ప్రభుత్వమువారిని కోరిరి.

రాబోవు తిరునాళ్ల ప్రహర్మోత్సవములకు గాను సానిటరీ యేర్పాటు చేయుటకు ప్రస్తుతము హెల్త్ ఆఫీసర్ వారు కోరిన మేరకు నుమారు రు. 6000 ఖర్చు చేయుటకు తీర్మానించబడెను.

జిల్లా మునిసిపాలిటీ చట్టమును అనుసరించి కొంత విస్తీర్ణము దేవస్థానమువారు, మునిసిపాలిటీ యివ్వకుండుటకు ప్రభుత్వమువారిని కోరిరి. కాని ప్రభుత్వమువారు దేవస్థానమువారు యిచ్చుటకు యేమాటి కారణమును లేదని తెల్పిరి.

దేవస్థానమువారికిన్ని, పురపాలకసంఘమువారికిన్ని విద్యుచ్ఛక్తి అగ్రిమెంటు నిన్నటిదినము పరిశీలించి. పురములో యిక మెట్టుత్తము 200 దీపములే యుండును. ఇప్పటికు 402 దీపములు వేయబడియున్నవి దీనికి బల్బులు దొరకని కారణమే.

నీళ్ల స్కీమ్‌కు సానిటరీ ప్రభుత్వమువారు రు. 12,600/-ఖర్చు పెట్టగలయునని తెల్పిరి. ఈ సొమ్మువలన నీళ్లపన్ను అభివృద్ధి చేయబడును.

వెద్దాపురంలో డివిజను రూల్సుప్రకారం అరెస్టులు

అగస్టు 25: సమయమంతుల సోమరాజు పై వారంటువుండగా తనంటబడానని స్థానిక డిప్యూటీ కలక్టరుగారి ఎదుట హాజరైరి. వారు తమ సుంతి యితరజిల్లాల విద్యార్థులు ఎసుమతి చేసినన్ను చేరమని క్రింద మెండులో వుంచబడి జామీనుమీద విడుదల అయినారు.

తోటపల్లి కనకబు సీతారామమూర్తి కర్ణనాయిలు హెచ్చుఖరీదుకు అమ్మినందులకు అరెస్టుచేయబడిరి. ఇతనిని డిప్యూటీకలక్టరుగారు జామీనుమీద విడుదల చేసిరి. (స్వ. వి)

ఒంగోలు తాలూకా రైతువర్కరుల సమావేశం

తే 20 న ఒంగోలులో నాగిసేని వెంకయ్యగారి అధ్యక్షతక్రింద ఒంగోలు తాలూకా రైతువర్కర్లు సమావేశమై ఈ క్రిందివారిని కమిటీగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు: నాగిసేని వెంకయ్యగారు, ఉపాధ్యక్షులు: దుడు రామకృష్ణారెడ్డిగారు, ప్రధాన కార్యదర్శి: మంగువ వెంకట సుబ్బయ్యగారు, సహాయకార్యదర్శి: కుర్రా వెంకటేశ్వర్లుగారు.

అమలాపురంలో గణపతి నవరాత్రులు

అమలాపురం, ఆగస్టు 25: గణపతి నవరాత్రుల సందర్భముగా వైశ్య ప్రముఖులు కాళ్లకూరి వెంకటరాజు, వెంకటరత్నం, యక్కల గవరరాజుగార్లచే శ్రీ గణపతి వర్తక సమితివారి యాజమాన్యమున 23, 24 తేదీలందు రమారమి 8 వేలమంది బీదలకు అన్నదానము చేయబడెను.

శ్రీ ముసునూరి సూర్యనారాయణ, చేగొండి కనకాంజనేయదాసు, జవాబ్ చేగొండి కరీముదాసు, మంతెన వీరన్న ఒడగూరుగార్ల జాత్రనాయివ్యములు కచ్చేరీలు హరికథలు జరుపబడినవి.

గోదావరి వరదలు

పదూరదేవం, ఆగస్టు 25: 4 రోజుల నుంచి గోదావరివరదలు చాల అధికముగ వచ్చినవి. రాజమండ్రి రైల్వే బ్రిడ్జిదగ్గర 1901 సం॥లో అ. 62 8 అంగుళముల నీరు వచ్చినది. 1914 సం॥లో అ. 63 6 అంగుళముల నీరు వచ్చినది. అంతకంటె హెచ్చు ఎన్నడును రాలేదు. ఈ సంవత్సరములో 4 రోజులనుంచి 62 అడుగుల నీరు వచ్చినది. ఇంకను అడుగు న్నర నీరు వచ్చినచో చాలా పెద్దవరదలో దిగి చిడికి గూడూరులవరకూ గ్రామములపట్ల గడ్డు పడునని భయముతో అధికారులు చాల శ్రద్ధ తీసికొనుచున్నారు. యీ రోజున 1 అడుగు నీరు తగ్గినది. ఇంకను తగ్గుచూచనలున్నవి. గండ్లభయము లేదనిరి.

డెల్టానగర ప్రజలకు ముక్కవాసన బియ్యం

రాజమండ్రిలో రేషనింగు ఫలితం

రాజమహేంద్రవరము, ఆగస్టు 27: బియ్యంరేషనింగుతో రాజమహేంద్రవర పౌరులకు అనేక కష్టములు ఏర్పడినవి. ప్రజల కష్టములను ప్రభుత్వంవారికి తెలియబరచుటకుగాను నిన్న సాయంకాలము, హిందూ సమాజములో శ్రీరాయసం వెంకట శివుడుగారి అధ్యక్షతక్రింద బహిరంగ సభ జరిగెను:

శ్రీయుతులు సూరిన సుబ్బారావు ఎం ఎల్. ఏ, పాలకోడేటి సూర్యప్రకాశరావు, వద్దూరి శివరామకృష్ణయ్య, జి. యస్. బాలాజీ దాసు, అడ్డాల వెంకటస్వామి, మహీధర జగన్ మోహనరావుగార్లు తదితరు సభలో ఉపన్యసించిరి. కిలో, కృష్ణకాటుకల రకము బియ్యము అక్కడక్కడ పొరపాటున కనిపించుచున్నవనిరి. ధాన్యము నకు ప్రసిద్ధి కెక్కిన తూర్పు గోదావరి జిల్లాలో, రాజమహేంద్రవరపట్టణములో పురుగులతో నిండిన ముక్కవాసన బియ్యము ప్రజలకు సప్లయి కావుచున్నదనిరి. రాజమహేంద్రవరము వర్తక స్థానమూ, గోకవరము, ఏలేశ్వరము, భీమవరం, అమలాపురం, రాజోలు తాలూకాల బండ్లమీద నను, పడవలమీదను బందలకొలది జనము ప్రతిదినము వచ్చుచుందురనియు, వారికి భోజనము ఏర్పాట్లు లేవనియు, వారితోపాటు తెచ్చుకొను బియ్యమును ముసిసిఫల్ సరిపాండ్రుల వద్ద లాగుకొను చున్నారనియు తెల్పిరి. జిల్లా ప్రజలకు కావలసిన మంచిధాన్యమును పుంచియే, పై జిల్లాలకు మిగిలిన ధాన్యమును ఎగుమతి చేయవలసినదిగా ప్రభుత్వమువారిని కోరిరి. చింత పంటచెరుకు కొరతినను వారు నిర్ణయించిన ధరలకు దొరకుట లేదనియు, ప్రజలు కాలా యిబ్బంది పడుచున్నారనియు నుడివిరి.

ఈ విషయములగురించి ఆందోళన జరుపుటకుగాను పురజనులపక్షమున ఒకకమిటీ ఏర్పాటు చేయబడినది. ఈకమిటీకి శ్రీరావు సాహెబు యం. వి ఆర్ అనహరావారి గారు అధ్యక్షులును, శ్రీయుత పాలకోడేటి సూర్యప్రకాశరావు, జి. యస్. బాలాజీ దాసుగార్లు కార్యదర్శులు

వంచదారాలు, కట్టెలకును యిబ్బంది

అగస్టు 24: ఈ పట్టణ సహకారసంఘములద్వారా ప్రజలకు సప్లయి చేయుటకు విరివిగా పంచదార బస్తాలు వచ్చి షుమారు మాసము దినములనుండియు నిలవ వున్నవి కాని పైకుండి వుత్తర్వులు రాకపోవుటచే యింతవరకు పంచదార నిల్వయి పడకుండుటచే షుమారు 4 జేలబస్తాలు వంటచెరుకును సహకార సంఘములకు సప్లయి చేయించుటకును పై సంఘములవారు కంట్రోలు చేయుకు కట్టెలు అమ్మవలసినదనియు స్థానిక రెవిన్యూ వుద్యోగులు షుమారు రెండు మాసముల క్రితమే యేర్పాటుచేసినట్లును, కాని వారు సరకు సప్లయి చేయించకపోవుటచే కట్టెలు వర్తకులు పట్టు 1 కి పదునాలుగు ఆణాలు మొదలు ఒక రూపాయ వరకు అమ్ముచుండుటచే ప్రజలు కట్టెలకు చాలా యిబ్బందిపడుచున్నారు. (స్వ. వి)

సామర్లకోట ప్రేమసమాజం

సామర్లకోట, ఆగస్టు 25: చామర్లకోటలో వీదులకు అన్నదానము వగైరా పనులుచేయు ధర్మప్రదేశములు, ధర్మశాలలు సరిగా నిర్వహింపబడవలెనని స్థానికప్రేమ సమాజ మెంబర్లు సమావేశమై పై సంస్థలు తనఖీతిని పుస్తకాలు తనిఖీచేయుటకు నిమిత్తం ఒక సబుకమిటీని యీ దిగువ మెంబర్లతో ఎన్నుకొనిరి.

యీ సంస్థల యజమానులతో సంప్రదించుటకున్ను, అవసరమైన గవర్నమెంటు వారికి తెలియపరచి, వారి సహాయముతో పదరు సంస్థలు సక్రమముగా జరిపించు ఏర్పాటులు చేయుటయున్ను యీ సబుకమిటియొక్క ప్రథమ ముద్దేశ్యము.

సభ్యులు:—(1) చుండ్రు లక్ష్మీపతి, (2) యండ్రు సత్తిరాజు, (3) పెనుమోతుల సూర్యనారాయణరావు, (4) దుద్దుంపూడి సత్యనారాయణ, (5) ఆరాధ్యుల మూటయ్య, (6) అళక్క సర్వేశ్వరరావుగార్లు స్వ. వి.

జాంద్రపేటలో కృతినమర్పణ సభ

చీరాల, ఆగస్టు 26: జాంద్రపేటలో శిఖంకొల్లివారి సత్రమునద్ద పండిత కర్ణపీర నాగేశ్వరరావుగారి యాజమాన్యమున కృతిసమర్పణసభ జరిగినది ప్రథమమున కృతిభర్తలను శ్రీయుత నేల్లబల్లయ్య కవిగారిని చప్రం వెంకటసుబ్బయ్యగారిని నగర సంకీర్తనతో సభా ప్రవేశమునకు తీసుకొనివచ్చిరి. శ్రీయుత 'మధురకవి' శ్రీ గౌరాధిప్పుడు వెంకటేశ్వరరావుగారిచే రచియింపబడిన 'వేమ్నుటావు' అను గ్రంథము శ్రీ నేల్ల మల్లయ్యగారికి, 'భాగ్యలక్ష్మియను గ్రంథమును' శ్రీ చప్రం వెంకటసుబ్బయ్యగారికిని కృతి యొసంగబడెను. స్వ. వి.

జస్టిసుపార్టీ పేరు మార్పు

సహాయనిరాకరణ మవలంబింప నిర్ణయం

నేలం, ఆగస్టు 27: ద. ఇ. లిబరలు ఫెడరేషను రాష్ట్రీయ వార్షిక సభ ఇనిరామస్వామినాయకస్వగారి అధ్యక్షతను జరిగెను. పి. రత్నస్వామిపిళ్ళైగారి స్వాగతోపన్యాసానంతరం పి బాలసుబ్రహ్మణ్యంగారు, పండే అజ్జ్వరుపత్రిక సంపాదకులు పతాకోత్సవం జరిపి, జస్టిసు పార్టీ సరిగా పనిచేయలేదనియు, నాయకరు నాయకత్వమున ద్రవిడస్థాను స్థాపనకు అందరు పాటుబడవలెననియు కోరిరి.

ఇ. వి. రామస్వామినాయకస్వగారు, తాను పార్టీనుండి విరమింపదలచినన, అనేక మంది మిత్రులు బలవంతంపైన యీసారి ఆఖరి మాటు రాష్ట్రీయ సభకు అధ్యక్షత వహించుచున్నాననియు చెప్పిరి. ఎట్లయిన ద్రవిడస్థాను స్థాపించుటకును, సాంఘిక నిమ్నోన్నతాలను తొలగించుటకును తాను చెప్పినట్లు పార్టీవారంతా నడుచుకోవాలనిరి.

బిరుదులు వదలుకోవాలి

సభలో యీ దినపు తీర్మానాలు అంగీకరించబడెను.

ద. ఇ లిబరలు ఫెడరేషను పేరు "ద్రవిడ కజకం" అని మార్చాలి. కేంద్ర ప్రభుత్వం తణికీక్రింద గాక, ఇండియా మంత్రివర్గానికి లోబడిన స్వతంత్ర రాష్ట్రముగా ద్రవిడస్థాను ఏర్పరచుట పార్టీ ముఖ్యోద్దేశంగా నుంచుకోవలెను.

పార్టీ సభ్యులంతా ప్రభుత్వంవారొసంగిన బిరుదులు వదలుకోవాలి. యిక ముందు బిరుదులు స్వీకరింపరాదు ఇపుడు ప్రభుత్వంవారు యుద్ధకృషికి యేర్పాటుచేసిన సంస్థలలో వేతనోద్యోగాలు కాని, గౌరవ పదవులు గాని వుంటే రాజీనామా యివ్వాలి. జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలందు సభ్యులు అధ్యక్షు ఉపాధ్యక్షులు రాజీనామా లివ్వవలెన; ప్రభుత్వంవారు ఏర్పాటు చేసిన నియోజకవర్గములు వేరిలోను గూడ ఎన్నికలకు యీ పార్టీవారు పోటీ చేయరాదు.

1945 మార్చి 31 వ తేదీనుండి యీతీర్మానం అమలు జరగాలని నిశ్చయింపబడెను.

కస్తూరిబాయి నిధి

కస్తూరిబాయి గాంధి నిధికి చందా లివ్వరాదను తీర్మానం ఒకరు ప్రతిపాదించదలచగా, సర్ ముత్తయ్యచెట్టి, సర్ మణ్ముగంచెట్టి, బొబ్బిలి రాజు, బి. రామనంద్రా రెడ్డిగార్లు చందా లిచ్చినట్లు పత్రికలలో చదివితిమనియు, యిదివరకేమియు దీనిగూర్చి తీర్మానించలేదుగనుక వారిపై శిక్షాచర్య గైకొన వీలులేదనియు, యీ విషయం విచారణచేయ ఉపసంఘ నియమించినపిదప, తీర్మానించ వచ్చునని యు, అధ్యక్షులు చెప్పినమీదట, తీర్మానం ప్రతిపాదింపబడలేదు.

చీలిపోవుట

ఆహ్వాన సంఘాధ్యక్షులగు పి. రత్నస్వామిపిళ్ళై కార్యదర్శి లిద్దరును, సేలంలో జరిగిన సభలో పార్టీ పేరు మార్చాలను తీర్మానము ఆహ్వానసంఘమునకు యిష్టంలేకుండా అధ్యక్షుని ప్రోత్సాహంతోనే జరిగింది కనుక, సక్రమమైనది కాదనియు, తాము సభలో పాల్గొనలేమనియు, కార్యకర్తసభకు కోరం లేదనియు, దాని ఫలితంగా రామస్వామి నాయకరు అనుచరులు పార్టీసభ్యత్వము గోల్పోయిరని రూ, 16 వ వార్షికసభ తరువాత నెపుణో పూర్తిచేయబడునని యు ప్రకటించిరి.

శ్రీ ముదుంబ వెంకటసరహా సరసింహాచార్యులు

తుని, ఆగస్టు 24: ఇచట తాలూకాకచేరీలో చిరకాలము ఉద్యోగముచేసి నుమారు 4 వత్సరముల క్రిందట రిటైరు అయిన శ్రీ ముదుంబ వెంకటసరహాసరసింహాచార్యులగారు నెలరోజులు బాధపడి కడచిన వారం పరమపదించిరి. వీరు గొప్ప వైరాగ్యశీలులు, ద్రవిడవేద విద్వాంసులు. వీరికి ముగ్గురు కుమారులు. సదరు ఆచార్యులగారి వయస్సు 60 సంవత్సరములు.

చీరాల వర్తకసంఘం

చీరాల, ఆగస్టు 28: చీరాల వైశ్య చేనేతవస్త్ర వ్యాపారులందరు కలసి నిన్న నంబూరి సత్యనారాయణ గుప్తగారి అధ్యక్షతను సమావేశమై చీరాల-వైశ్య చేనేత వస్త్ర వ్యాపారుల సంఘమును స్థాపించిరి. దానికి ప్రస్తుతం నంబూరి సత్యనారాయణ గుప్తగారు అధ్యక్షులు-కార్యదర్శిగను మద్ది రామబ్రహ్మంగారు కోశాధికారిగను తదితర 7 మంది కార్యనిర్వాహక సభ్యులుగను ఎన్నుకొనబడిరి. (స్వ వి)

శ్రీ స్వామినాథన్ కేసు

రాజమహేంద్రవరము, ఆగస్టు 26: శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ సి. ఎస్, కె. అచ్యుత రామయ్యగార్లమీద తేబడిన క్రిమినలు కేసులో తీర్పు గోదావరిజిల్లా సెషన్సు జడ్జిగారు 25, 26 తేదీలలో 15 గురు ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించిరి. (స్వ వి)

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

నంద్యాల

ఆగస్టు 24: యిచటి హిందూమహాసభ యొక్క ప్రముఖ సభ్యులు శ్రీయుత పొట్టిదుర్తి శంకరయ్య హిందూమహాసభ యొక్క ప్రస్తుత కార్యక్రమము అభివృద్ధి దాయకముగాను, జాతీయాభ్యుదయ నిరోధకముగాకను పరిణమించినదని తన సభ్యత్వమునకు రాజీనామా యొసంగినట్లు ప్రకటించుచున్నారు.

చీరాల

ఆగస్టు 23: ఈవూరి నూలు పెక్సు పైలు ఫెడరేషనుకు రాబోయే సంవత్సరమునకు శ్రీయుత మద్దు లక్ష్మయ్యగారి అధ్యక్షతను నిన్న ఎన్నికలు జరుపబడెను. ఈ క్రిందివారు ఎన్నుకొనబడిరి. అధ్యక్షులు: శ్రీయుత పొట్టి వీరయ్యశ్రేష్టిగారు, ఉపాధ్యక్షులు:-పి. రంగనాయకులుగారు, కార్యదర్శి:-శ్రీయుత గ్రంథి వీరరాఘవులుశ్రేష్టిగారు, సంయుక్త కార్యదర్శి, మద్దులోక నాధంగుప్తగారు, కోశాధికారి, శ్రీయుత మద్దు లక్ష్మయ్యగారు మరి ఆరుగురు సభ్యులుగా ఎన్నుకొనబడిరి. స్వ. వి.

తుని, ఆగస్టు 23: యీ పట్టణంలో సుమారు 1 సంవత్సరము పోలీసు సబ్ యిన స్పెక్టరు పనిచేసిన జి. జానకి రామశర్మగారు యిచటనుంచి సుమిమ్మడివరం బదలాయింపు అయినందున వారి పీడోక్కులు యిచట గవర్నమెంటు ఉద్యోగస్థులు కాస్తా పోలిటను క్లబ్బులో నిన్నటికోజున గానించి వారి గౌరవార్థము అల్పాహారమిందు చేయించిరి. వారిస్థానాన వచ్చిన మహమ్మద్ హుస్సేన్‌గారు కూడా యిందులో పాల్గొనిరి.

తిరుపతి, ఆగస్టు 27: తిరుపతిలో యా శ్రీకుల సౌకర్యార్థము ఒకసంఘ మేర్పడెను. అధ్యక్షులు: శ్రీ యస్. కె. సంపత్ కుమారాచారి, కార్యదర్శి: శ్రీ బి. ఇ. రామసామి.

తిరుపతి అనాథశరణాలయానికి సూపరింటెండెంటుగా శ్రీ జి. యస్. పద్మపతిగారిని దేవస్థానంవారు నియమించారు. (స్వ. వి)

తిమ్మసముద్రం

మంగళగిరి, ఆగస్టు 25: మద్రాసుప్రభుత్వము వారిచే రద్దుకాబడిన తిమ్మసముద్రము పంచాయతీ బోర్డునకు శ్రీ కొల్లూరు చంద్రమౌళిగారు ప్రెసిడెంటుగా నియమించబడ్డారు. శ్రీ చంద్రమౌళిగారు నర్సారావుపేట ఆసిస్టెంటు పంచాయతీ ఆఫీసరుగారివద్ద చార్జీ తీసుకొనిరి.

ఇందుపూరు

ఆగస్టు 24: ఈ గ్రామంలో వినాయకచవితి సందర్భమున యాదవ సంఘంవారు హిట్లరుపరాభవనాటకము బుర్రకథ జరిపిరి.

ఆకిరిపల్లి

ఆగస్టు 26: నిన్నటికోజున ఆకిరిపల్లి పంచాయితీకోర్టు మెంబర్లు సమావేశమై శ్రీయుత పేరుల రాజగోపాలకృష్ణమూర్తిగారిని పంచాయితీకోర్టు ప్రెసిడెంటుగా ఎన్నుకొనిరి. స్వ. వి.

పుల్లంపేట

ఆగస్టు 25: స్థానిక శ్రీ బహూత్తమ విద్యాదానసభా మిడిల్ స్కూలును స్థాపించబడిన బాలసారస్వత సంఘోపక్రమణోత్సవము శ్రీ డాక్టరు గద్దే శ్రీరామచంద్రమూర్తిగారి యాధిపత్యమున, అధ్యక్షులచే నొసగబడెను. పాఠశాలా ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. వెంకట్రామయ్యగారు రుపన్యసించిరి.

పెద్దాపురం

ఆగస్టు 24: నిన్న సాయంకాలము గోదావరి పెట్రల్ లో-ఆపరేటివ్ స్టోర్సు బ్రాంచి పెద్దాపురంలో స్థాపించబడెను. శ్రీ రామారావు నాయుడు రిజిస్ట్రారుగారి అధ్యక్షతను శ్రీ పి. ఎతిరాజు డిప్యూటీ కలక్టరుగారు ప్రారంభించిరి.

చేబ్రోలు

ఆగస్టు 23: చేబ్రోలు నేత పారిశ్రామికుల మహాసభ నిన్నటిదినము శ్రీ ప్రగడ కోటయ్యగారి అధ్యక్షతను సమావేశమైనది ఈ దినపు కార్యవర్గము ఎన్నుకొనబడినది.

అధ్యక్షులు: శ్రీ పోలిశెట్టి సుబ్బారావుగారు, ఉపాధ్యక్షులు: శ్రీ పుట్ల వీరాస్వామిగారు, కార్యదర్శి: శ్రీ గట్టు బాలకోటయ్యగారు, సహాయకార్యదర్శి: శ్రీ చేబ్రోలు నరసింహస్వామిగారు, కోశాధికారి: శ్రీ మురుగుల వెంకటరత్నంగారు.

రేపల్లెతాలూకాలో కస్తూరిబాయి నిధి వసూళ్లు

నిడుబ్రోలు, ఆగస్టు 26: రేపల్లె తాలూకా శ్రీ కస్తూరిబాయి ఫండు వసూలు కమిటీవారు శ్రీ తుమ్మలపల్లి అప్పయ్యగారి ఆధిపత్యమున యీ దిగువ గ్రామములలో వసూలుచేసిరి

కాపూరు 275/- రాంబొట్లపాలెం 55/- చెరుకుపల్లి 37/- గుర్లపల్లి 50/- పొన్నపల్లి 55/- గూడపల్లి 250/- నిజాంపట్నం 96/- వసూలు అయినవి.

లకోటా ప్రశ్నలు

ర ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లుచేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్లకవరుసహా పంపుటకు రు1/12/- నవగ్రహ వశీకరణయంత్రము రు. 3-8-0 లు. పండిత సేమాని సోమేశం శర్మ, కాకినాడ.

ఉచిత సలహా

పండిత ఇ. ఎస్. గోపన్

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము

బలము, ధాతుపుష్టి సజీవత్వమునకు వుపయోగించుడు.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.

తపాలపెట్టె 278,

ఎగ్మూరు : : మద్రాసు.

నెరసిన వెంట్రుకలకు పరమౌషధము

KALA TEL (Regd.)

కాలా తేల్ (రిజిస్టర్డు)

భారతీయ వనౌషధులతో శాస్త్రీయపద్ధతులమీద చేయబడినది. తెల్ల వెంట్రుకలను సరిచేయగల వుత్తమ ఔషధము. క్రమంగా వాడితే కుదుళ్ళనుంచి నల్లని క్రొత్తవెంట్రుకలు యెదుగుతవి. ప్రమాదకరమైన రసాయనికము లేవీ లేవు. వెంట్రుకలను రాలకుండా చేస్తుంది. సీసా 1-కి రు. 2-0-0 మాత్రమే పోస్టేజి వేరు. వర్తకు లందరివద్దను కెమిస్టులవద్దను దొరకును. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

ఢిల్లీ కెమికల్ అండ్ పెర్ఫ్యూమరీ వర్క్సు, సుత్తార్‌మండీ, లాహోర్.



కెమిస్టులందరివద్దగల దొరుకును.

రాజాస్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

క్రొత్తగా తయారైనవి! మిక్కిలి ప్రకాశవంతమైనవి!

"కనకావజ్రములు"

ఆభరణములకు అన్నిరకాల నగలకు అత్యంతోపయోగకరమైనవి. వీటిని ఏవిధంగా పరీక్షించినప్పటికీ, ఇవి అసలైన వజ్రములకు ఎంతమాత్రం తీసిపోవు.

మా పాన్‌మాడ్రు ప్యారిస్ వజ్రములను ఒకసారి ఉపయోగించి చూడండి! తయారుచేయువారు:—

టి. ఎస్. తంగవేలుపిళ్లై

అండ్ జి. కె. సుందరరాజన్,

పెద్దఇజారు, తిరుచినాపల్లి.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 35 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

క్రిమి మతప్పిన బహిష్టువల్ల బాధపడే యువతి

"ఆక్టిమన్" బిళ్లలు

తప్పక పడవలెను.

ఏకారణమువల్ల బహిష్టు నిలిచిపోయినను, 24 గంటలలో ఈఔషధం చక్కబరచును. "ఆక్టిమన్" బిళ్లలు గత 30 ఏండ్ల అనుభవంగల డాక్టర్లందరిచే వాడబడుచున్నవి.

నోటు: శిశువులు గర్భధారణకాలములోవాడగూడదు. వాడితే గర్భస్రావముకావచ్చును. ఒకసీసా చాలును. (ఇంగ్లండులో తయారైనది) ఖరీదు పూర్తిగా వాడు ద 7-8-0. నగం మోతాదు ద 4-8 వీ.పి. అదనపు వేరు.

ఆక్టిమన్ - ఫోర్టి: అతి కఠినమైన కేసులలో దాగా గుణమిచ్చును. పెద్ద రు. 10-8-0 పోస్టేజి ప్యాకింగు వేరు.

ఆక్టిమన్ ఫోర్టికాంపౌండు: ఏమందులకుగాని, ఏ చికిత్సలకుగాని లొంగని మొండిజబ్బులకు దీనిని వాడవలెను. ఖరీదు రు 15 లు. (పోస్టేజి ప్యాకింగు వేరు).

జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

స్త్రీలకు గొప్ప సహాయకారి

ఆక్టిమన్

వెరోనా ట్రేడింగ్ కంపెనీ,

Davar House. Opp. Kitab Mahal 199, Hornby Road. BOMBAY 1.

జగద్విఖ్యాత పేటెంటు మహౌషధము

"మదనమస్తు హల్వా"

దుస్సాన్యధ్వజభంగము (నపుంసకత్వము) శీఘ్రస్ఖలితవికారము - స్వప్నస్ఖలితము - ధాతుక్షయ - స్నాయుదౌర్బల్యము కుదుర్చు జగద్విఖ్యాత మహౌషధములలో ఈ హల్వ మిగుల శ్రేష్టమైనదని ప్రసిద్ధిపొందియున్నది. దీనిని సేవించినంతలో మనస్సున కానందము - దాంపత్యసుఖము - కలుగును. దీని అద్భుత గుణము వందలకొలదిమంది పరీక్షించి ఆత్మానందము వెలిబుచ్చియున్నారు. 20 తోలా డబ్బి రు. 6/-, డజన్ రు. 65/-.

రాజవైద్య బి. యస్. రావు,

గంజాం ఆయుర్వేదిక్ ఫార్మసీ, ఎర్రమేడ, బరంపురం - గంజాంజిల్లా.

యునైటెడ్ యిండియా

ఫైర్ అండ్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

పో. బా. నెం. 1207 - మదరాసు.

మా పి. ఎఫ్. డాసిల్వాగారు ఆంధ్రజిల్లాలలో పర్యటనము చేయనున్నారు. ఈ అవకాశమును పురస్కరించుకొని వారు, మా కంపెనీ తరఫున, అగ్ని, మోటార్, నౌకా, తదితర రకముల భీమా వ్యాపారము చేయగోరు పలుకుబడి గల యేజంట్లను స్వయముగా సందర్శించెదరు.

సంచారకార్యక్రమము

1944 సెప్టెంబరు

1, 2 .... రైల్వే రిఫ్రెషింగ్ రూము, బెజవాడ.
3, 4 .... రైల్వే రిఫ్రెషింగు రూము, విశాఖపట్టణము.
5, 6 .... c/o యునైటెడ్ యిండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, రామేశం వీధి, కాకినాడ.
7, 8 .... c/o శ్రీ వి. ఎస్. మూర్తి, c/o పాపులర్ మెడికల్ స్టోర్సు, రాజమండ్రి
9, 10 .... c/o శ్రీ కే. సూర్యనారాయణ, మున్సిపల్ బిల్డింగ్సు రోడు, యేలూరు.
11, 14 .... రైల్వే రిఫ్రెషింగు రూము, బెజవాడ.

హిందూస్థాన్ ఐడియల్ ఇన్సూరెన్సు

కంపెనీ, లిమిటెడ్,

మచిలీపట్టణము.

అనుమతిపొందిన మూలధనం	...	...	రు. 5,00,000
అట్లాటుచేయబడిన మూలధనం	...	...	2,09,575
చెల్లించబడిన మూలధనం	...	...	1,90,000
అమలులోనున్న వ్యాపారం	...	...	24,00,000

ఆంధ్రదేశములో స్థాపింపబడి ఆంధ్రులచే నిపుణతతో నడిపింపబడుచున్న దేశీయ సంస్థ.

అన్నిజిల్లాలలోను ఏజన్సీలీయబడును.

అనుభవము, ప్రజ్ఞగలవారు ఆర్గనైజర్లుగా తీసికొనబడుదురు.

వివరములకు వ్రాయుడు.

మచిలీపట్టణము, 26—8—44.

తాడేపల్లి శ్రీరాములు,

మేనేజింగు డైరెక్టరు.

నాజీల నిష్క్రమణ

1 వ పేజీ తరువాయి

ట్సులు పాడించవచ్చు. రోయెన్‌కు దక్షిణంగా పురోగమిస్తున్న కెనడియన్ సైనికులు శత్రుపిరంగికాల్పులను ఎదుర్కొనవలసి వచ్చింది. ఎల్బీఫ్, పాంట్ డీలార్ప్‌లమధ్య సీన్ నదిని దాటుతున్న కాల్బలదళాలకు కెనడియన్ యుద్ధనౌకలు సహాయపడుతున్నవి.

జర్మన్ ప్రకటన

రోయెన్‌కు పశ్చిమంగా మిత్రసేనలు సీన్ నది దక్షిణభాగంలోని తమ స్థానాలపై తీవ్రమైనదాడులు జరిపినవని జర్మన్ ప్రకటన తెలుపుతున్నది. పారిస్‌కు ఆగ్నేయంగా జరిగిన తీవ్రయుద్ధంలో మిత్రసేనలు జర్మనులను మార్నీదిశగా తోమివేసినవని కూడా ఇదే ప్రకటన అంగీకరిస్తున్నది.

బ్రెస్టు యుద్ధం

బ్రెస్ట్‌యుద్ధగతి క్రమేణ ఎక్కువవుతున్నదనీ, అక్కడి జర్మన్లు మిత్రదాడులన్నిటినీ తరిమివేశారనీ జర్మన్ ప్రకటన. బ్రెస్ట్‌యుద్ధంలో కొన్ని మిత్రవిజయాలు చేకూరినట్లు మిత్ర ప్రకటన.

65,000 మంది ఖైదీలు

జనరల్ పాటన్ సేనలు ఫ్రాన్స్ యుద్ధంలో పోరాడడం ప్రారంభించినప్పటి నుంచి 36,000 మంది జర్మన్ సైనికులను ఖైదీలుగా పట్టుకొని, 16,000మందిని హతమార్చినవి.

గత సంగ్రామ రంగాలలో యుద్ధజ్వలన

పారిస్‌కు తూర్పుగా పురోగమిస్తున్న మిత్రసేనలు సీనూ పట్టణాన్ని చేరినవని సుప్రీమ్ కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. గత మహాసంగ్రామం జరిగిన ప్రాంతంలోనే ఈ ఉద్ధతయుద్ధం జరుగుతున్నది.

సీన్, మార్నీనదులమధ్య జనరల్ పాటన్ సేనల అగ్రభాగాలు ట్రాయిస్‌కు ఈశాన్యంగా 10 మైళ్లలోకి చేరినవి. ఈ సేనలలో మరికొన్ని భాగాలు ఛాలోథిరీకి, నైరుతిదిశగా 14 మైళ్లలో వున్న లాఫెర్టీ సోస్ జారీని చేరినవి. అంటెయ్యూ వాటి 11 మైళ్లు మిత్రసేనలు ముందుకు పోయినవన్నమాట. పారిస్ తూర్పుపరిసరాలలో అడపా దడపా శత్రుప్రతిఘటన ఇప్పటికీ సాగుతున్నది రోయెన్ బ్రిడ్జి హెడ్ వద్దకు మిత్రి అదనపు సేనలు చేరుతున్నవి.

"జర్మనుల విశ్వాసబలం బెదిరి పోతున్నది"

లండన్, ఆగస్టు 28: జర్మన్ మిలిటరీ రేడియో ఇలా ప్రకటిస్తున్నది:

"కొన్ని జర్మన్ వర్గాలలో సంకోచం ప్రబలుతున్నది. ఆత్మవిశ్వాసం చలించిపోతున్నది మిత్రరాజ్య ప్రచారమే ఇందుకు కారణం. నాజీ ఉత్తర్వులను శిరసావహించడానికి బదులు ఈ జర్మన్ వర్గాలవారు ప్రభుత్వవిధానాన్ని విమర్శిస్తున్నారు; అనవసరపుచర్చ సాగిస్తున్నారు. దయాదాక్షిణ్య రహితంగా ఇట్టివారి తోలగించి వేయడమువుతుందని జ్ఞాపకం వుంచుకోవాలి మన నియంతపట్ల చేసిన ప్రమాణ వచనాన్ని స్మరణకు తెచ్చుకోవాలి"

పండిత మిశ్ర అరెస్టు

బంబ్బాయి, ఆగస్టు 28: మాజీ మంత్రి పండిత డి. పి. మిశ్రగారి సోదరుడు పండిత సత్యేంద్రప్రసాద మిశ్రగారు 1942 ఆగస్టు అలరులు సందర్భమున అరెస్టుచేయుటకై పోలీసువారు వెతకుచుండిరిగాని ఇంతవరకు వీరు దొరకలేదు. గాంధిమహాత్ముని ఉత్తరువుల ననుసరించి సత్యేంద్రప్రసాదగారు ముదుగ పోలీసువారికి తమ చిరునామా తెలిపి బొంబాయి చేరుకొనిరి. పోలీసువారు నేటి రాత్రి ఉదయంవచ్చి వీరిని అరెస్టుచేసి సెంట్రలు జెయిలుకు తీసికొని పోయిరి.

పారిస్ ప్రశాంతత

లండన్, ఆగస్టు 28: పారిస్ నగరం ప్రశాంతంగా వున్నదని పారిస్ రేడియో ప్రకటిస్తున్నది. బాయిస్ డి బోలోన్, మ్యూడాన్ లలోని శత్రుప్రతిఘటన స్థానాలు తుడిచివేయబడినవి. బాయిస్ డి బోలోన్‌లో తోటమాలులు పనిచేస్తుండగా 38 మంది ఫ్రెంచి గెరిల్లా సైనికుల శవాలు కనిపించినవి వీరిని జర్మన్ స్టారమ్ ట్రూప్ సైనికులు చిత్రవధచేశారు. ఫ్రెంచి గెరిలా సైనికులు 14 పంగణాలను, 43 పట్టణాలను శత్రు ఆక్రమణనుంచి విముక్తి చేసినవని ఫ్రాన్స్ రేడియో ప్రకటన!

మదరాసు రేడియో

ఆగస్టు 30 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; 7-10 జి. పైడిస్వామి మ॥ 1-0 యం. యస్. బాలసుబ్రహ్మణ్యశర్మ. 2-10 ఆర్. పద్మా (వీణాగాత్రం) సా॥ 5-30; సైనికులకు ప్రసారం 6-40; జంత్రసమ్మేళనం 7-45 అందరు హర్షించే హాస్యము (తెలుగుప్రసంగం) 8-0 సరస్వతి, లక్ష్మి. 9-30 బి. బి. సి. ప్రసారం 10-0 యస్. చాలచందర్ (సితార్).

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-45 పెళ్లిబేరాలు (తెలుగునాటిక) 6-55 తరంగము 7-0 జి. పైడిస్వామి (నాగస్వరం) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 29

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపెల్లర్ గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌వన్ డిలీవరీకలదు 68-11-0 70-0-0 పేడ పెనగ పాపు (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1 కి చెక్కురకం 160-0-0 ఎక్సుపెల్లర్ పేల్స్‌టాక్సు తో సహా 165-0-0 పెంకాయ మాపె 38 పౌనుగంటబ్బా 1 కి 18-10 9 కొబ్బరి కాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0; కెంపో రకం కొడవేరి 95-0-0, 105-0-0; అమలము (మిల్ రిలీజు) ఎక్సుపెల్లరు పల్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంటి 11 వ రకం 190-0-0

చక్కెర: కాకినాడ 47-5-6, 47 6 9; బంగారు, పెండి: పచరము 1 కి (విల్లరదర) 52 0 0 పెద్దబంగారు తులం 75-11-0 పీసువెండి తులము 100 కి (రెడి) 134-0 0 తులంవెండి 1 కి 1-6-0.

పేల్సుటాక్సు, ప్రత్యేకం.

లోహపు మార్కెటు: ఇనుము కమ్మిదీలలు 1" రు. 0-6 6 టు 0-7-0 2" నుండి 3" పౌను 1 కి 0-6-6 టు 0-7-0 3" నుండి 6" పౌను 0-6-6 టు 0-7-0 ఇనుము కొయ్యమర పీలలు పిలింగు 1 కి 1-0-0 టు 1-4-0 చేతిపంపులు నెం. 2 స్టాండుచేయు. ఇంగ్లీషు చేతిపంపులు ఇండియను రకము 20-0-0; గొట్టనూతుల పంపులు 1¼" 1½" 8 నుండి 12-0-0 కుళాయిల ఇత్తడి మూతలు ½" 2-0-0 కుళాయిల ఇత్తడి మూతలు ¾" 2-8-0 యం. యస్. తక్కువ పదరపు పట్టెలు స్టాకులేదు ఎం. ఎస్. రౌండు రేకులు 17-8-0 ¼" రు. 23 8-0 ⅜" నుండి 20-0-0 ½" రు. 17-8-0 26 బి. డబ్ల్యు. జి. 24-8-0 24 బి. డబ్ల్యు. జి. 23-8-0 22 బి. డబ్ల్యు. జి. 23-8-0 మలాము తీగెలు 16 నుండి 20 వరకు బి. డబ్ల్యు. జి. 150-0-0 200-0-0 1 పౌను. యం. యస్. అడ్డ గడియములు మరలు 1 పౌ॥ కి॥ 1-0-0. 1-8-0 ½" పైగ 0-8-0 0-12-0; ఇత్తడి. గుండ్రనివి కడ్డీలు ¼" నుండి ½" 2-8-0 యల్. బి. ¾" పైగా 2-8-0.

బొంబయి ధరలు

బొంబయి, ఆగస్టు 29:

జరిలా ప్రత్తి విన్నపాయంత్రం నేటిమధ్యాహ్నం		
పెప్లెండు	400-0	400-0
పెండి హాజరు	133-8	132-4
,, పెటిల్మెంటుబటువాడా	132-0	130-0
బంగారు సోజరు	75-5	75-3
,, పెటిల్మెంటుబటువాడా	75-2	74 13
కవరము	51-4	51-6

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 28:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు	21.82/
21.82; డిశెంబరు	21 62/21.62 జనవరి
21.52 / 21.52 మార్చి	21.40 / 21.40
మే	21.18/21.18 జూలై 20.85/20.85
స్పిన్నింగ్ హోజరు	22.46
అక్టోబరు (గరిష్టధర)	21.82.
(కనిష్టధర)	21.66

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం	21 61

వాగ్దానమూ - నిర్వహణమూ.

అందరూకూడా విశ్వస్తులయ్యేటట్లు చేస్తానని జపాను వారు వాగ్దానం చేస్తారు.

వారు తెచ్చేది యిచ్చేదిమాత్రం 'హత్య, హింస, దోపిడి, వినాశమున్ను.'

గత ఏడు సంవత్సరాలయి పాపం! చైనావారు ఇవే అనుభవిస్తున్నారు.

విజయముద్వారా స్వాతంత్ర్యము

AAA 1022.TG.

భారత స్వాతంత్ర్యప్రాముఖ్యం

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రసంగం

కలకత్తా, ఆగస్టు 28: "భారత స్వాతంత్ర్యం ద్వారానే ప్రపంచంలో తొక్కిపెట్టబడి అధోగతికిపాలైయున్న యావత్తు జాతులకున్న నిజమైన స్వాతంత్ర్యం లభిస్తుంది"

స్టూడెంట్సు యూనియన్ వార్షిక సాధారణ సమావేశ సందర్భంగా గమిహూడిన స్కాటిష్‌చర్చి కాలేజి విద్యార్థులు మహాసభయందు ప్రసంగిస్తూ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గారు భారతస్వాతంత్ర్య ప్రాముఖ్యాన్ని యీ విధంగా వెల్లడించారు. దీనినే వారింకా ఈరీతిగా విశదీకరించారు:

"నాకు అంతర్జాతీయతలోనే ప్రబల విశ్వాసము. ఎందుకంటే, జాతీయత ఇప్పుడు ప్రజలను పంకుచిత హృదయులనుగా చేసే ధోరణిలో ఉన్నది. ఇతర ప్రజలకు సహాయము చేయడానికి మనము ముందుకు పోదామన్నా పోలేకున్నాము. "ఫారెజముహూపుమాన్‌పోవుగాక" అనే కేకలు వేయుటకు ప్రథమంగా పూనుకొన్న కాంగ్రెసువాదులూ, ప్రజలూకూడా, అదుపల్లనే మరి, ఇప్పుడు చెరసాలలలో పడి మగ్గిపోతున్నారు; జపాను దురాక్రమణను గురించి దడదడమని మాట్లాడిన మహనీయులేమో గౌరవ పదవుల్లో భద్రాసనాలు వేసుకొని కూర్చొనియున్నారు. ఇది నిజంగా ఒక వింత ప్రపంచం.

"అంతర్జాతీయతలో నాకు పరమ విశ్వాసమని నా సంగతి చెప్పకోవడం మాత్రమే కాదు, మీరుకూడా ఆ అంతర్జాతీయతనే పరమ శ్వాసం కల్పించుకోవలెనని కూడా నేను కోరుతున్నాను. అయితే ఇంకొక్కసంగతి: మనము సంపూర్ణముగా స్వతంత్రులమైతేనే కాని అంతర్జాతీయమనం భావప్రపంచనిర్మాణానికి ఏమీ చేయలేమనీ, ప్రపంచంలోని ఇదోవంతు జనాభాకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభిస్తేనే కాని అంతర్జాతీయ ప్రపంచపునర్నిర్మాణాన్ని గురించి మనం ఎన్నిమాటలు మాట్లాడుకున్నా అవి అన్నీ గట్టిగట్టుకథలే అవాస్తవిక ప్రసంగాలూ మాత్రమే అవుతాయనీ కూడా మీరు తెలుసుకోవలెనని నైతిక నేను కోరుతున్నాను. ప్రపంచాభివృద్ధికి భారతదేశం చేయగలిగిన సహాయం ఏదో ఉన్నదనీ, నూతన ప్రపంచ నిర్మాణకార్యంలో భారతదేశానికి మహత్తర, మహత్తర భాగస్వామ్యం ఉండగలదనీ నా నమ్మకం."

ఆంధ్ర సెనేటు ఎన్నిక

నెల్లూరు, ఆగస్టు 24: నెల్లూరుజిల్లాబోర్డు నెల్లూరు మున్సిపాలిటీ తరుపున ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనేటు సభ్యుడుగా శ్రీరావు సాహెబు పొణకా గోవిందరెడ్డిగారు ఎన్నుకొనబడిరి. (స్వ. వి)

చర్చిల్ ప్రసంగం

1 వ పేజీ తరువాయి

ప్రభుత్వాన్ని నిర్భయంగా ఎదిరించి నిమగ్నించడానికిగాని తమకు బాహాటమైన హక్కు స్వాతంత్ర్యాలున్నవా? తమకు ఒప్పదలగాని ప్రభుత్వాన్ని తొలగించడానికి తమకు హక్కుస్వాతంత్ర్యాలుండి, తమ యిష్టానుసారం జపించడానికి కావలసిన చట్టసౌకర్యాలు తమకు ఇవ్వబడియున్నవా? కార్యనిర్వాహకవర్గపు దౌర్జన్యం లేకుండా, ప్రజల దొమ్మి బెదింపులు లేకుండా, ప్రత్యేకమైన ఒక రాజకీయ పక్షముతో సంబంధం లేకుండా ఉన్నటువంటి న్యాయస్థానాలేమైనా ఉన్నవా? ఆ న్యాయస్థానాలు విశాల సిద్ధాంతాలూ, ఔచిత్యమూ, ధర్మమూ కలిగి స్థిరప్రతిష్ఠ గలిగిన చట్టాలనే అమలు పరుస్తున్నవా? ధనికులూ, బీదలూ, ప్రజాసామాన్యమూ, ప్రభుత్వాధికారులూ అందరూ సమానంగానే మాడబడుతున్నారా? వ్యక్తుల హక్కు స్వాతంత్ర్యాలు, ప్రభుత్వంపట్ల తమకుగల బాధ్యతలకు లోబడేకానీండి, సవ్యంగా నిలుపబడి కాపాడబడి ప్రస్తుతింపబడుతున్నవా? హాలీవాలీ చేసి దినబత్తెములు సంపాదించుకొని కుటుంబపోషణ చేసుకొంటున్న మామూలు రైతుగాని, మామూలు కార్మికుడుగాని నాజీ ఫాసిస్టు పక్షులవారు నడుపుతున్న కెస్టపోలవలె ఏకోజ ఏకైకపక్షపు చెప్పచేతల్లో నడుస్తున్న క్రూరపోలీసుదళాలు ఎప్పుడు ఎక్కడ వచ్చి పడి తనను ధర్మము అధర్మమూ లేక పట్టుకొని, నీతీ రీతీ విచారణచేయకుండా తీసుకొనిపోయి చిత్రహింసలుపెట్టి బంధించివేస్తారో అనే భయంలేకుండా నిర్విచారముగా కాలం గడుపుతున్నాడా? ఇటువంటి చిన్నచిన్న ప్రశ్న పరీక్షలే కొత్త ఇటలీ నిర్మాణం కావలసిన నవ్య పద్ధతులకు ప్రాతిపదికలు కాగలవు. ఇటలీవాతావరణం జర్మను పాడుకంపుపట్టి చెడిపోకుండా కుండునట్లు చేయుటయే ఇప్పుడు అందరూ పట్టుకొని నిర్వహించవలసిన ప్రథమ కర్తవ్యము. భీషణపోరాటంవల్లనే ఇది సాధ్యం కాగలదు. కొత్త ఇటాలియను దళాలు మెత్తాలు మొత్తాలుగావచ్చి మిత్రమండలి సైన్యంలో చేరగ వని నేను సంబరపడుతున్నాను.

సర్ సుల్తాన్ ప్రకటన

1 వ పేజీ తరువాయి

యుద్ధానంతర కార్యక్రమం వొకటి ఆలోచనలో వుంది. సాధ్యమైనంత వేగముతో అందుకుగురించి కృషిచేయబడుచున్నది. ముందిపద్ధతిమీద, శాశ్వతంగా వుండేలాగున మొత్తం రేడియో వ్యవస్థనంతా పునర్నిర్మాణం చేయు విషయం కూడా ప్రస్తుతం ఆలోచనలో వుంది." అని భావి కార్యక్రమం గురించి సర్ సుల్తాన్ గారు వివరించారు.

ప్రభుత్వశాఖల నిర్మాణాత్మక మరుపనలగురించి, సమయ జ్ఞానసమన్వయమైయుండు మంచి కరప్రణాళికలు తయారుచేయుటకు ప్రత్యేకంగా ఒకశాఖ ఏర్పాటు చేయబడుచున్నదనియూ, ప్రస్తుతం ప్రచారకవిషయంలో వున్న లోటుపాటు తీర్చి, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యనున్న గాఢమునుదాటుట కేర్పడవలసినవారధి నిర్మాణమునకు మరొక పరికరము తయారగవలనియు చెప్పిరి.

శ్రీలశాఖ విషయమై మాట్లాడుతూ వివిధ రాష్ట్రములందు మహిళా సంస్థల ఏర్పాటుకు ఒకస్కీము తయారుచేయబడిందనీ, అది త్వరలోనే అమలులోకి రాగలదనీ, దేశాభివృద్ధికి సేవచేయుటకిది గొప్ప అవకాశములు నివ్వగల రంగమనీ అహమ్మద్ గారు అన్నారు.

సంస్కృతి చిత్రముల విషయమున ఇన్‌ఫర్మేషన్ ఫిలిమ్స్ ఆఫ్ ఇండియా వారు ఎక్కువ అభివృద్ధిని సాధించినారనీ, ఈ శాఖ నింకా వృద్ధిచేయుచూ మాపించుచున్నామనీ తెల్పిరి ప్రస్తుతం తయారవుతూవున్న చిత్రాలుగాక, కొత్తగా "రెండు నిమిషాల చిత్రములు" (క్విక్కీ) తయారు చేయబడుచున్నవనీ, ఒకే విషయాన్ని ప్రజలహృదయానికి హత్తుకునేట్లు చెప్పడమే దీని ఉద్దేశ్యం అనీ తదనుగుణ్యంగా "ప్రయాణాలు తగ్గించండి" అనే ఒక క్విక్కీ తయారు చేయబడిందనీ ఇలాగే ఒక జపాను వ్యతిరేకచిత్రం తయారులో వుందనీ, అది త్వరలోనే ప్రదర్శింపబడుతుందనీ వీరు చెప్పారు.

"సేమనల్ వార్ ఫ్రంట్" భవిష్యత్తు గురించి సర్ సుల్తాన్ గారిట్లా ప్రసంగించారు:

యుద్ధ పరిస్థితులు ఉన్నంత కాలము ఈ సంఘం కార్యక్రమములకు పరిమితమవ్వవలసినా తగ్గించాలనే ఉద్దేశ్యం లేదు. అయితే, ఈ యుద్ధస్థితి చిరకాలం అలానే వుండిపోదని స్పష్టమేపైగా నిర్ణయింపగల కాలంలోనే ఇది మునుముందు. శాంతికాలంలో "వార్ ఫ్రంట్" కు స్థానం లేదు కాని ఈ సంస్థ విసరణ, దాని వుపయోగం చూస్తే తుపాకుల కాల్పులు ఆగిన మరుక్షణంలో తీసివేయడానికి వీలులేదనిపించుచున్నవి. ప్రభుత్వప్రచారాన్ని ప్రజల మధ్య తీసుకుపోవడానికి సంస్థ వుపకరించుతుంది. యుద్ధేతర విషయములు ప్రచారంలో కూడా ఈ సంస్థ అమూల్యమైన సాధ్యం అని బుజువైంది. మునుపున్న నిర్మాణ కాలమునాడు సంస్థను ఎలా వుపయోగించుకోవడం అనే విషయం ఆలోచనలో వుంది."

విదేశాలలో ప్రచారం గురించి మాట్లాడుతూ ప్రచారక సభ్యులు ఇలా అన్నారు: వాణిజ్యం, ఉత్పత్తి విషయములలో భారతదేశ శక్తిసామర్థ్యముల నితర దేశములకెరుకపరచుటకు సమగ్రమైన స్కీము తయారులో వుంది.

"సంస్కృతి సాంప్రదాయాలు, గొప్ప వాణిజ్యవకాశాలు గల అభివృద్ధి చెందుతూవున్న దేశంగా ఇండియాను ఇతర దేశాలకు చూపించడమే లక్ష్యంగా పెట్టుకొని విదేశప్రచారక కార్యాలయం పనిచేస్తూవుంది. భారతీయ సమస్యలో స్వకీయ వున్న ఇబ్బందులను గమనించకపోలేదు. కాని అవి తొలగింపబడజాలనివని భావింపబడలేదు"

అమెరికాలోనూ, కొంతవరకు ఇతర సామ్రాజ్య దేశాల్లోనూ ఇండియా ప్రచారక సమస్యనుగురించి కృషిచేయడానికొక ప్రత్యేక అమెరికన్ సెక్షన్ ఒకటివుందనీ, ఇందుల కవసరమగు సాధన సంపత్తి ఈ శాఖలోనే తయారుకావడం ఉచితమనీ- అమెరికాలోని ఏజెంట్ జనరల్‌తో వుండి భారతప్రచారవిషయమై పనిచేస్తూన్న ఉద్యోగి ఈశాఖకు చెందినవాడగుటవలన- తలంచబడినట్లు సర్ సుల్తాన్ గారు చెప్పారు.

అమెరికాలో ప్రచారం గురించి ప్రత్యేకంగా ప్రచారకసభ్యులిలా చెప్పినారు:

"ఏ కొద్దిమందికో తప్ప, అమెరికాలో జనబాహుళ్యానికి భారతదేశమును గురించి ఏమీ తెలీదు. ఇప్పుడు జపాన్‌పైయుద్ధం చేస్తూ అత్యధిక సంఖ్యాకులుగా అమెరికనులు ఇచ్చట వుండటంవల్ల మన్మందు ఇండియానుగురించి విశేషంగా తెలుసుకోవాలనే జిజ్ఞాస అధికమౌతుంది. విదేశాంగ ప్రచారకశాఖ ఇతరదేశాల్లో ప్రచారం చేస్తూ వున్న సూత్రాల ననుసరించే అమెరికను సెక్షను అమెరికాలో ఇండియాను గురించి ప్రచారం చేస్తుంది. భారతదేశం అభివృద్ధి గాంచుచు గొప్పకళ, సంస్కృతి సాంప్రదాయాలు, విశేషవ్యాపార, పారిశ్రామికావకాశాలు గల దేశంగా చిత్రించడానికే మేము ప్రయత్నిస్తున్నాం. భారతదేశం ధూతకాలానికేగాక, భావికి సంబంధించిన దేశం. యుద్ధానంతరం ఆసియాలోనూ, ప్రపంచ వ్యవహారాలలోనూ ఎన్నదగ్గ శక్తిగా భారతదేశంగా తయారవుతుంది."

తమ ప్రసంగాన్ని ముగించుతూ సర్ సుల్తాన్ అహమ్మద్ గారు పునర్నిర్మాణం విషయమై జరుగవలసిన ప్రచార విధానమునకు సంబంధించిన స్కీమును గురించి చెప్పినమీదట దాని ఆశయముల నిలా వివరించారు:

"ఇతర ప్రచారకశాఖలవలెనే దీని లక్ష్యమున్నూ గ్రహణశక్తిని వృద్ధిచేయడమే. పునర్నిర్మాణ నివేదికలలో ప్రతి వారూ ఒక నూతన భారతదేశ స్వరూపాన్ని చూడగలరు. కృషులసంతోషపెట్టి, యువకుల ఉత్సాహపరుపగల అనుభవం ఒకటి కలుగుతుంది.

అయితే మామూలుమనిషికి ఈ రూపం గోచరమవుతున్నదా అనే ప్రశ్నకలుగుతుంది. ఉత్సాహాన్ని కలిగించే ఈ గొప్ప నివేదికలను కొని, చదువగలమని మనం ఆశింపజాలము అది మానవస్వభావంగాదు. అంచేత, ఈ నివేదికల సారాంశ, సంగ్రహములను, ప్రజల్లో ఎక్కువగా ప్రచారం చేయాలని మా ఉద్దేశ్యం. ఈ కార్యంలో పత్రికలు చేయవలసిన అమూల్యమైన సేవ చాలావుంది. ఈ నివేదికల సంగ్రహమును తమ పాఠకులకు ఎరుకపర్చి గొప్ప సేవ చేసియున్నవి. ఈ ప్రచారానికి అనుబంధంగా ప్రచారంచేయాలని మా సంకల్పం." (అ. ప్రె)

విలియం ఫిలిప్సుగారి అమెరికాప్రయాణం

ఇండియాలో అమెరికన్ రాయబారి రాజీనామా ఇవ్వలేదు

వాషింగుటన్, ఆగస్టు 28: జనరల్ పెక్ హోవర్ గారికి రాజకీయ సలహాదారగ పని చేస్తూవున్న విలియం ఫిలిప్సుగారు (ఇటీవలే ఇండియాకు రూజ్‌వెల్టు అధ్యక్షుని ప్రతినిధిగా వచ్చినవారే వీరు) అమెరికాకు తిరిగి వెళ్లటానికి కారణమేమని అడగ్గా కేవలం వ్యక్తిగతమైన కారణాలవల్లనే అమెరికాకు వెళ్లుచున్నారని అమెరికా ప్రభుత్వశాఖవారు సంజాయిషీ యిచ్చారు.

న్యూఢిల్లీలో యు॥ సె॥ బెడ్ సేన్సు రాయబారావుగా జార్జి మెకైల్ గారు తమ పదవికి రాజీనామా యిచ్చి, స్వదేశానికి తిరిగి రావటం అబద్ధమనికూడా చెప్పారు.

బొంబాయిలో పతాకోత్సవం

బొంబాయి, ఆగస్టు 27: నెలవారీగా జరిగే పతాకోత్సవము బొంబాయి మునిసిపలువార్డు లన్నింటిలో జరిగెను. పైచేటు ఇళ్లలో వందేమాతరంపాట పాడి ఉపన్యాసాలు జరిగినవి ఇటీవల జెయిలునుండి విడుదలయిన ఎస్. కె. పాటేలుగారు కొన్నిచోట్ల సభలకు హాజరయిరి. అరెస్టులే జరుగలేదు

అమెరికాకు జర్మనీ ఆక్షేపణ

సెయింట్ మాలో మాట్టడిలో సంఘటన

లండన్, ఆగస్టు 28: సెయింట్ మాలో దుర్గంపై ముట్టడి జరిగినప్పుడు అమెరికన్ టాంకుల ముందుభాగంలో జర్మన్ యుద్ధఖైదీలను నిలిపి జర్మనులను మధ్యపరచడమైనదని నాజీ విదేశాంగశాఖ అమెరికన్ ప్రభుత్వానికి ఆక్షేపణను తెలియజేసింది ఆగస్టు 14-వ తేదీన జర్మన్ సేనాని కర్నల్ ఫాన్ ఆలాక్ పంపినవార్తే ఇందుకు కారణం. సమర్థులైన అమెరికన్ అధికారులు దీనివిషయమై విచారణచేసి, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను పాటించేటట్లు మాడాలని జర్మనీ కోరింది.

రష్యా యుద్ధం

1-వ పేజీ తరువాయి

మైన పెట్టెలు కాలువలో మిత్ర విమానాలు నీటిగనుండి ఆగస్టు 16 రాత్రి పడవేసి పనికి రాకుండా చేశాయని విమానశాఖ ప్రకటన దెలుపుచున్నది. ఇప్పటి స్థితిలో యీ కాలువ జర్మనులు కీల్ కాలువకంటే ముఖ్యమని అవవచ్చు. విశేష యుద్ధసామగ్రి పట్టుయిలు యీ కారణమున అక్కడ స్తంభింపబడియున్నవి. శత్రుశతఘ్నుల ప్రతిఘటనను లెక్కచేయకుండా మన విమానాలు 20 నిముషాలలో మందుగనులు జాటగల్గెను.

పోలిష్ దేశభక్తులకు సహాయం చాలదు

వార్సాలోని పోలిష్ దేశభక్తులకు మిత్రదేశాలు విమానాలద్వారా చేస్తున్న సహాయం అత్యల్పమనిన్నీ, దాన్ని ఎక్కువ చేయాలని కోరుటకు పోలిష్ ప్రధాని మికోలాజిక్ గారు ఈ డెప్ గారిని నేడు కలుసుకొని చర్చిస్తారనిన్నీ తెలుపబడుచున్నది. (రాయిటరు)

మతగురువుతలపై గొడ్డలిపెట్టు

లక్నో, ఆగస్టు 29: విజయుల్లాషా అనే అతడు ముస్లిం మతగురువు. ఇతడి నివాసస్థలం మహజహాన్‌పూర్. రఫీఅహ్మద్ ఖాన్ తన గురువైన విజయుల్లాషా పాపాలపై సాష్టాంగపడి నమస్కరించి: "మరణించిన నా భార్యకు నీవు ప్రాణభిక్ష పెట్టలేక పోయినట్లయితే నిన్ను కేవలం దనుల్బాజీ అని భావించవలసి వుంటుంది. నీ వంటే నాకు వెర్రి నమ్మకం" అన్నాడు.

విజయుల్లాషా ఆపని తనకు సాధ్యపడేది కాదని తన అశక్తిని విన్నవించుకున్నాడు. తీవ్ర ఆశాభంగానికి గురి అయిన రఫీ అహమ్మద్ ఒకే ఒక గొడ్డలిపెట్టుతో విజయుల్లాను హత్యచేశాడు.

బారెల్లీ సెషన్స్‌జడ్జి రఫీ అహమ్మద్ ఖాన్‌కు 302 సెక్షన్ (ఐ. పి. సి) కింద యావజ్జీవ కారాగారశిక్ష విధించాడు.

రఫీ అహమ్మద్ ఆఫీల్‌పై కొండంత ఆశపెట్టుకున్నాడనీ, ఆ శాభంగం కారణంగా ఆ ఆశ తీవ్రద్వేషంగా మారిపోయినట్లు కనిపిస్తున్నదనీ సెషన్స్ శిక్ష వేస్తూ తీర్పు చెప్పారు.

ఢిల్లీలో అన్నిరాష్ట్రాల గవర్నరులు

న్యూఢిల్లీ, ఆగస్టు 28: వైస్రాయి తో సంప్రదింపులుజరుపుమద్రాసు, బొంబాయి, బెంగాలు, సంయుక్తరాష్ట్రాలు, బీహారు, మధ్యరాష్ట్రాలు, బీరార్, అస్సాం, నార్త్ వెస్టు ఫ్రాంటియరు ప్రావిన్సు, సింధు, ఒరిస్సా గవర్నరులు యిక్కడకు వచ్చియున్నారు.

వరదలు

నర్సాపురమునకు 4 మైళ్ల సమీపమున ఎనుముల లంకవద్ద గోదావరిగట్టుకి 30 అడుగుల గండిపడింది.

అందుచల్ల ఎనుములలంక, కాజ, కలగంపూడి. పూటాడ, నవరసపురం, గొంది ఎలమంచిలి గ్రామాలకు చాల నష్టం కలిగింది. పంటలు నాశనం అయినాయి. గండి యిప్పుడిప్పుడే పూడ్చివేయబడుతోంది.

నెరిశినవెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు, ఆయుర్వేదచికిత్స తైలనిరంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపునిచ్చును. గుణంకానిచో డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచెమైయుండిన రు. 2 మధ్యతరమైయుండిన రు. 3-8-0. పూర్తిగా యుండిన రు. 5/-

గమనింపు:—ఇది మెదడును, కంటికి మంచి పోషకమును బొషధము.

SANKAT HARAN OUSHADHALAYA, No. 81, P. O., KATRISARAI (GAYA)

Kerala SHAVING SOAP

IT'S COOL & SOOTHING

KERALA SOAP INSTITUTE, CALICUT.



Want Blossom-White Teeth?

Use DENTOXYL Tooth Paste. It whitens the teeth, strengthens the gums, refreshes the mouth and sweetens the breath.

DENTOXYL TOOTH PASTE

SOLD AT ALL CHEMISTS

THE DENTOXYL CO., Sadar, KARACHI.

ఫోన్. బా. 3116 యునైటెడ్ ఏజన్సీస్ బెజవాడ, బొంబాయి. (ఆంధ్రరిజిస్ట్రీకు)

ట్యూబు 1-కి రు 1/-వంతున అన్నిస్టోర్లలో దొరకును.

"లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్రాదిక

"స్టార్ రంగూన్ డైమండ్లు"

ఇతర డైమండ్లకంటె మేలైనవి.

ఏ. సుబ్బరాయులుచెట్టి,

షరాఫ్ మర్చంట్,

బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.

మరాపు లందరివద్ద దొరకును.

వ్యాపారస్థులకు మంచి తరుణము

రసాయనములు	ఎసెన్షియల్ ఆయిల్సు	ఔషధాలు
రంగులు	ఎరువులు	వగైరా,
సుగంధ ద్రవ్యములు	గంధకము	వగైరా.

కొనదలచినట్టిగాని, అమ్మదలచినట్టిగాని స్టాకిస్టులు, డీలర్లు మాతో సంప్రదించగోరెదము.

R. S. KOTHARY & CO., 7, Karbala Mohammad St., Calcutta.
Telegraphic address "Overmatch" Phone - B. B. 5 6 2:

కోతలకు, గాయములకు, బొబ్బలకు, మూలవ్యాధికి, కీళ్లవాతమునకు

సెల్ వెల్సు

రోహిణ్ సాల్వు వాడుడు.

దంతవ్యాధులకు, చిగుళ్లనుండి రక్తం కారుటకు, సెల్వెల్సు టూత్ పౌడర్ వాడుడు.

సెల్వెల్సు, మైసూరు.

'కల్పక' బట్టల సబ్బు

"పరిశుభ్రతను మించిన భాగ్యంలేదు."

"కల్పక స్పెషల్ సబ్బు"తో ఉతికి మీ బట్టలను పరిశుభ్రపరచండి. నాణ్యమయిన కల్పకసబ్బు అందరికీ ఇష్టమయినది.

KALPAKA OIL MILLS, LTD.,
Edacochi P. O. (Cochin)

Edited, Printed & Published by S